ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
3
బుధవారం 24 జనవరి 2024

డీ కేటుగాళ్లు..!

- కురబలకోట..అక్రమాల కోట
- డీకేటీలు అనువంశికంగా మార్పు
- అధికార ఒత్తిళ్లు..రెవెన్యూకు శాపం
- నేతలకు మేత..అధికారులకు కోత..
- రెవెన్యూలో భూబాగోతం

కురబలకోట అక్రమాలకు కోటగా మారింది. ఇక్కడి రెవెన్యూ కార్యాలయంలో ఇంటిపట్టాలు మంజూరు నుంచి మ్యుటేషన్ల వరకూ, ప్రభుత్వ భూముల కబ్జా నుంచి కొండలు, గుట్టలు చదును చేయడం వరకూ ప్రథమ స్థానంలో నిలిచిందనే చెప్పాలి. ఇక్కడ రెవెన్యూ పరమైన పనులు, ఎలాంటి కార్యక్రమాలు జరగాలన్నా, చేపట్టాలన్నా అధికార పార్టీలోని ఇద్దరు, ముగ్గురు ద్వితీయశ్రేణి నాయకుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయి.



హార్సిలీహిల్స్ ఏనుగుమల్లమ్మకొండ దిగువ భాగంలోని డీకేటీ భూములు

మదనపల్లె, జనవరి 23: అధికార పార్టీ నేతలు, రాజకీయ నాయకులు చెప్పినవన్నీ ఆన్‌లైన్ చేస్తున్నారు. డీకేటీ, అసైన్డ్ భూములను ఒకరి నుంచి మరొకరి పేరున మార్చేస్తున్నారు. డీకేటీలు అనువంశికంగా మారిపోతున్నాయి. ఒకరి భూమిని మరొకరి పేరున ఆన్‌లైన్ చేసేస్తున్నారు. అనర్హులు, సంబంధం లేని వ్యక్తులకు హక్కులు కల్పిస్తున్నారు. డబ్బులు చెల్లిస్తే చాలు.. భూమి స్వభావంతో పనిలేకుండా మ్యుటేషన్ చేసేస్తున్నారు. డీకేటీ, అసైన్డ్ భూములను అమ్మకూడదు.. కొనకూడదనే నిబంధన ఉన్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేదలకు ప్రభుత్వం జారీ చేసిన ఈ భూములను అవసరాలకు క్రయ, విక్రయాలు చేపట్టినా అగ్రిమెంట్ల మీద ఉంటాయే కానీ రిజిస్ట్రేషన్లు జరగవు. కానీ ఇక్కడ రిజిస్ట్రేషన్లతో పనిలేకుండా అగ్రిమెంట్ల ఆధారంగా టైటిల్స్ మారిపోతున్నాయి. పేద రైతుల జీవనాధారం కోసం ప్రభుత్వం డీకేటీ, అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేసింది. రైతులు వాటిని అనుభవించుకోవాలే కానీ అమ్మకూడదు. వారసత్వంగా అవి కుటుంబసభ్యుల పేరున టైటిల్ మార్చుకోవచ్చు. కానీ ఇక్కడ కుటుంబీకులు కాకుండా ఇతర వ్యక్తుల పేరుతో మారిపోయాయి. రెవెన్యూ శాఖలో ఏదైనా ఫైలు కదలాలంటే వీఆర్వో, ఆర్ఐ, డిప్యూటీ తహసీల్దార్ నుంచి చివరగా తహసీల్దార్ వరకూ వెళ్లాలి. కానీ ఇక్కడ డీకేటీల మార్పులో ఇక్కడి వీఆర్వో, ఆర్ఐలతో సంబంధం లేకుండా డైరెక్ట్‌గా కొన్ని, ఆ రెవెన్యూ గ్రామానికి సంబంధం లేకుండా తమ పనులకు నియమించుకున్న వీఆర్వో చేత ఈ పనులు కానిచ్చేశారు. సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకూ అధికార పార్టీ ద్వితీయశ్రేణి నేతల మితిమీరిన జోక్యం, రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆ శాఖ ఉద్యోగులు వాపోతున్నారు. పెద్ద నేతలు చెప్పారనే పేరుతో ద్వితీయశ్రేణి నాయకులు, అధికారుల పేరుతో లబ్ధి పొందినట్లు ఆరోపణలు అధికంగా ఉన్నాయి.

అంగళ్లు కేంద్రంగా అటు మదనపల్లె-అనంతపురం, ఇటు మదనపల్లె-కడప జాతీయ రహదారి వెళుతుండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు అంగళ్లు బైపాస్ రోడ్డు నిర్మాణం, ముఖ్యంగా అంగళ్లు కేంద్రంగా ఇంజనీరింగ్ కళాశాలలు ఉండటంతో భూముల ధరలు పెరగడమే కాదు వాటికి డిమాండ్ ఏర్పడిందని చెప్పవచ్చు. ఇదే అక్కడి పాలకులు, రెవెన్యూ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. వ్యాపారులు, రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని పని కానిచ్చేస్తున్నారు. మండలంలోని కురబలకోట, అంగళ్లు, ముదివేడు, తెట్టు రెవెన్యూ గ్రామాల్లో డీకేటీ, అసైన్డ్ భూములు ఎక్కువగా ఉన్నాయి. ఇందులో మదనపల్లె-అనంతపురం జాతీయ రహదారి నుంచి హార్సిలీహిల్స్ ఏనుగు మల్లమ్మకొండ, కంటేవారిపల్లెకు సమీపంలోని జాతీయ రహదారికి అటు, ఇటు ఉన్న డీకేటీ, అసైనీలు మారిపోయారు. రాజకీయ నాయకులు, అధికారులు, వ్యాపారులు పేదల నుంచి భూములు తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఇందులో కొందరు పండ్ల తోటలు సాగు చేస్తుండగా, మరి కొందరు ఇతరులకు విక్రయించగా, ఇంకొందరు ఫెన్సింగ్ వేసి తమ ఆధీనంలో పెట్టుకోగా, మరికొందరు ప్లాట్లు వేసి విక్రయాలు చేపడుతున్నారు. ఇక్కడికి సమీపంలోనే రిషివ్యాలీ, తెట్టు, హార్సిలీహిల్స్ ఉండటంతో వాతావరణం చల్లగా ఉండటమే కాదు లోయలను తలపిస్తోంది. అందుకే అధికార పార్టీ నాయకులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పెద్దఎత్తున పేదల నుంచి భూములను కొనుగోలు చేశారు. ఇందులో కొన్ని జగనన్న ఇళ్ల పేరుతో స్వాధీన అస్త్రాన్ని ప్రయోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి డీకేటీ, అసైన్డ్ భూముల క్రయ, విక్రయాలు జరిగినా..అవన్నీ అగ్రిమెంట్‌ల మీదనే ఉండేవని చెబుతున్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక..ఈ మూడేళ్లలో టైటిల్స్ మారిపోయాయి. రాజకీయ నాయకుల రంగప్రవేశంతో రెవెన్యూ రికార్డుల స్వరూపమే మారిపోయిందని ఆ శాఖాధికారులు వాపోతున్నారు. వీఆర్వో నుంచి తహసీల్దార్ వరకూ అధికార పార్టీ ద్వితీయశ్రేణి నాయకుల ఒత్తిడితో ఈ పనులు చేసినట్లు చెబుతున్నారు. ఇలా పదుల సంఖ్యలో రైతుల నుంచి వందల ఎకరాలు తీసుకోగా, రూ.లక్షలు చేతులు మారాయి. డీకేటీ, అసైన్డ్ భూములను రికార్డుల్లో మార్పు చేయడానికి ఎకరాకు రూ.లక్షకుపైగా వసూలు చేసినట్లు చెబుతున్నారు. ఇందులో ఇద్దరు, ముగ్గురు అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి ఈ పనులు చేయించినట్లు చెబుతున్నారు. వారి చేత ఈ పనులు చేయించడమే కాదు..ఈ రెవెన్యూ గ్రామాల్లో ఉన్న డీకేటీ, అనాధీనం భూములను స్వాధీనం చేసుకుని చదును చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

> **రికార్డుల ఆధారంగా పనులు చేశాం**
>
> \- ఎం.భీమేశ్వరరావు, తహసీల్దార్, కురబలకోట
>
> డీకేటీ, అసైన్డ్ భూములైనా..ఒకరి నుంచి మరొకరు అమ్మకాలపై రికార్డుల ఆధారంగా కొన్ని చేశాం. దానికి కారణాలు కూడా అనేకం. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల ఒత్తిడితో కొన్ని చేయాల్సి వచ్చింది. కులం, మతం అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు నేను న్యాయం చేశా. కొన్ని మానవతా దృక్పథంతో చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగని నేనెక్కడా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన సెంటు భూమిని కూడా చేసుకోలేదు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పనిచేస్తున్నా. నా పేరుతో నాయకులు, దళారులు, కింది స్థాయి సిబ్బంది డబ్బులు వసూలు చేసి ఉంటే నాకు సంబంధం లేని అంశం.

ఆ పనులు చేయలేక సెలవులో వెళ్లిన వీఆర్వో..

ఇక్కడ తన పరిధిలోని రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను చూడలేని కురబలకోట వీఆర్వో ఒకరు మూడు నెలల పాటు సెలవులో వెళ్లారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు చెప్పిన అడ్డమైన పనులు చేయలేనని చేతులెత్తేశారు. ఒత్తిడి తీవ్రం కావడంతో చివరకు వాలెంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. అలాగని అధికార పార్టీ నేతలు, అధికారులు తాము చేస్తున్న అక్రమమైన పనులను ఆపలేదు. ఈ క్రమంలో తాము చేసే అడ్డమైన పనులను సిఫార్సు చేయడానికి నియమించుకున్న మరో వీఆర్వో చేత సంతకాలు చేయించి, ప్రైవేటు ఆపరేటర్‌తో కలిసి పని కానిచ్చేశారు. ఇది ఒక కురబలకోట రెవెన్యూ గ్రామంలోనే కాదు..ముదివేడు, అంగళ్లు, తెట్టు, పిచ్చలవాండ్లపల్లె గ్రామాల్లో చోటుచేసుకున్నాయి.

> **ఉదాహరణలివీ..**
>
> - కురబలకోట మండలం సదరు రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు-1881-5ఏలో మల్లప్ప పేరున ఉన్న 1.34 ఎకరాల డీకేటీ భూమిని గతేడాది నవంబరు 27న గుడే రమాదేవి పేరున మార్చేశారు. ఇది డీకేటీ భూమి అయినా.. అనువంశకంగా మార్పు చేసి రికార్డు సృష్టించారు.
> - కురబలకోట రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1881-1బిలో జి.వెంకటరమణ పేరున ఉన్న 1.34 ఎకరాల డీకేటీ భూమిని గత ఏడాది జనవరి 11వ తేదీ కె.రమాదేవి పేరున మార్చేశారు. ఇక్కడా డీకేటీ భూమిని అనువంశకంగా మార్పు చేశారు.
> - పై రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు-1881-1ఇలో గుడే మల్లయ్య పేరున ఉన్న 1.33 ఎకరాల డీకేటీ భూమిని గతేడాది నవంబరు 24న కె.రమాదేవి పేరు మార్చారు.
> - అదే రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1884-2లో రెడ్డెప్ప పేరున ఉన్న 4.43 ఎకరాల్లో 1884-1ఏలో 1.10 ఎకరాలను గతేడాది నవంబరు 4న, ఈ ఏడాది జనవరి 2న 1884-2ఏలో 2.50 ఎకరాలను డి.జబీవుల్లా పేరున మార్చేశారు.
> - అదే రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1823-2లో సుదర్శన్‌రెడ్డి పేరున ఉన్న 1.38 ఎకరాలను గతేడాది నవంబరు 4న డి.తస్లీమాబీ పేరున మ్యుటేషన్ చేశారు.
> - అదే రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1885-1లో సుదర్శన్‌రెడ్డి పేరున ఉన్న 0.73 ఎకరాల డీకేటీ భూమిని గతేడాది నవంబరు 8న డి.తస్లీమాబీ పేరుతో వన్‌బీ చేశారు.
> - అదే రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1855-2లో సి.రెడ్డెప్ప పేరున ఉన్న 3.25 ఎకరాల డీకేటీ భూమిని ఆర్.సోమశేఖర్‌రెడ్డి పేరున గతేడాది సెప్టెంబరు 4వ తేదీ మార్పు చేశారు.
> - సదరు రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు-1747-3లో కె.చిన్నప్ప పేరున ఉన్న 2.27 ఎకరాల డీకేటీ భూమిని 2022 నవంబరు 18న కె.రమాదేవి పేరున మ్యుటేషన్ చేశారు. ఇవన్నీ దరఖాస్తు పట్టాలే అయినా..మార్పులో బాగంగా అనువంశకంగా చూపించారు. ఇవి మచ్చుకు మాత్రమే. వీటితో పాటు ముదివేడు, అంగళ్లు, పిచ్చలవాండ్లపల్లె, తెట్టు, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఒకరిపేరు నుంచి మరొకరి పేరున మార్పు చేశారు.



కంటేవారిపల్లె సమీపంలో మ్యుటేషన్ చేసిన డీకేటీ భూములు

ఆసరాతో మహిళలకు బాసట

- ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



చెక్కును అందజేస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రాయచోటి(కలెక్టరేట్), జనవరి 23: రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగసభ నుంచి 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వీసీ ముగిసిన అనంతరం 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా జిల్లాలోని 24,948 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,34,520 మంది మహిళలకు మంజూరైన రూ.223.11 కోట్ల మెగా చెక్కును ఇన్‌చార్జ్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో పీడీ, డీఆర్‌డీఏ సత్యనారాయణ, మహిళా సంఘాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

టమోటా మార్కెట్‌లో మళ్లీ మొదలైన వివాదం

- మండి యజమానులు వర్సెస్ లారీ యజమానులు



లారీ యజమానులతో చర్చిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి అభిలాష్

మదనపల్లె టౌన్, జనవరి 23: మదనపల్లె టమోటా మార్కెట్‌లో గత కొద్ది నెలలుగా సద్దుమణిగిన వివాదాలు మళ్లీ మొదలయ్యాయి. లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వసూలు చేస్తున్న కార్పస్ ఫండ్ చెల్లించేది లేదని మండీ యజమానులు తెగేసి చెప్పడంతో మంగళవారం వివాదం మళ్లీ మొదలైంది. మదనపల్లె మార్కెట్‌కు సీజన్‌లో నిత్యం 1000 నుంచి 1500 టన్నుల టమోటాలు విక్రయానికి వచ్చేవి. ఈ క్రమంలో మదనపల్లె లారీ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకున్న లారీలే ఇక్కడి నుంచి టమోటాలను లోడు చేసుకుని ఇతర రాష్ట్రాలకు వెళ్లాలని షరతు పెట్టారు. ఈ క్రమంలో బయట ప్రాంతాల నుంచి వచ్చే లారీల నుంచి మార్కెట్‌లో రూ.100 నుంచి రూ.500 వరకు కార్పస్‌ఫండ్ వసూలు చేసే వారు. ఈ నిధులను లారీ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమానికి వినియోగించే వారు. దీనికి అప్పట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు అనధికారికంగా అనుమతి ఇచ్చారు.

ఇదిలా ఉండగా ఇటీవల తట్టి శ్రీనివాసులురెడ్డి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమింపబడ్డారు. ఈ క్రమంలో మంగళవారం లారీ అసోసియేషన్ వారు బయట నుంచి వచ్చే లారీల వద్ద రుసుం వసూలు చేయకుండా మండీ యజమానులు అడ్డుకున్నారు. తాము రుసుం చెల్లించేది లేదని స్పష్టం చేశారు. దీంతో లారీ అసోసియేషన్ సభ్యులు అక్కడికి చేరుకుని మార్కెట్ చైర్మన్‌తో చర్చకు దిగారు. తాము వసూలు చేసే సొమ్ము కార్మికుల సంక్షేమానికి ఉపయోగిస్తామని, ఇలా అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ క్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్, లారీ అసోసియేషన్ నాయకుడు జింకా వెంకటచలపతి, మార్కెట్ కార్యదర్శి అభిలాష్ లారీ యజమానులు, మండీ యజమానులతో చర్చించారు. మార్కెట్ యార్డులో బయట మాత్రమే, అది కూడా బయట రాష్ట్రాల నుంచి వచ్చే లారీల నుంచి వసూలు చేసుకోవాలని, స్థానిక మండీ యజమానుల లారీల నుంచి వసూలు చేయొద్దని స్పష్టం చేశారు.



ములకలచెరువులో భారీ కేక్‌ను కట్ చేస్తున్న తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లె జయచంద్రారెడ్డి

నేటి నుంచి అంగన్వాడీ సెంటర్లు కళకళ

- సమ్మె విరమణ
- విధుల్లో చేరనున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు



మదనపల్లె మండలం తట్టివారిపల్లె అంగన్వాడీ సెంటర్‌లో విధుల్లో ఉన్న అంగన్వాడీ వర్కర్

మదనపల్లెటౌన్, జనవరి 23: సోమవారం అర్ధరాత్రి అంగన్వాడీలు సమ్మె విరమణ ప్రకటించడంతో జిల్లాలో బుధవారం నుంచి అంగన్వాడీ సెంటర్లు చిన్నారులతో కళకళలాడనున్నాయి. జిల్లాలో మొత్తం 2275 అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. డిసెంబరు 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్వాడీలపై ప్రభుత్వ ఎస్మా చట్టం ప్రయోగించి షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా రెండు రోజుల క్రితం విధుల్లో చేరని అంగన్వాడీలను టెర్మినేట్ చేస్తామని హెచ్చరికలు కూడా జారీ చేసింది. అంతేకాకుండా చలో విజయవాడకు వెళ్లిన అంగన్వాడీల పట్ల పోలీసుల దమనకాండ సాగించారు. అంతేకాకుండా జిల్లాలో 1635 మందిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ఐసీడీఎస్ అధికారులు రంగం కూడా సిద్ధం చేశారు. ఎట్టకేలకు సోమవారం అర్ధరాత్రి ప్రభుత్వంతో చర్చలు జరిపిన అంగన్వాడీలు సమ్మె విరమించారు. దీంతో మంగళవారం జిల్లాలోని 11 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తాము సమ్మె విరమించి ఉద్యోగాల్లో చేరుతున్నట్లు అంగీకారపత్రాలు అందచేసి మంగళవారం నుంచే కొందరు విధులకు హాజరు కాగా బుధవారం నుంచి జిల్లాలోని అన్ని అంగన్వాడీ సెంటర్లు చిన్నారులతో కళకళలాడనున్నాయి. అంతేకాకుండా అంగన్వాడీ సెంటర్లలో ఎంఎస్‌కేల నుంచి పౌష్టికాహారం, రిజిష్టర్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని ఫొటోలు అప్‌లోడ్ చేయాలని సీడీపీవోలు అంగన్వాడీలను ఆదేశించారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల జోరు
- రాజంపేటలో 500 కిలోల భారీ కేక్, భారీగా రక్తదానం
- అంగళ్లులో టెన్షన్.. టెన్షన్...
- వేడుకలకు అనుమతి ఇవ్వని పోలీసులు





రాజంపేటలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, రాజంపేటలో భారీ కేక్‌ను కట్ చేసి టీడీపీ నేత గంటా నరహరికి తినిపిస్తున్న నాయకులు

రాయచోటి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెలుగు తమ్ముళ్లు పోటాపోటీగా ఈ వేడుకలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టికెట్టును ఆశిస్తున్న పలువురు నాయకులు యువనేత దృష్టిలో పడేందుకు ఆయన లోకేశ్ జన్మదినాన్ని ఓ పండుగలా నిర్వహించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలకు నారా లోకేశ్ సుపరిచితుడు కావడంతో టీడీపీ నాయకులు ఎంతో ఉత్సాహంగా ఆయన జన్మదినాన్ని జరుపుకున్నారు. టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా రాజంపేట పట్టణంలోని పార్లమెంటు కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ సహకారంతో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 300 మందికి పైగా రక్తదానం చేసినట్లు టీడీపీ నేతలు తెలిపారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. టీడీపీ నాయకుడు గంటా నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక లారీని ఏర్పాటు చేసి గంటా నరహరి కార్యాలయం నుంచి నారా లోకేశ్ నిలువెత్తు కటౌట్ పెట్టి.. ప్రత్యేక అలంకరణ చేసి 500 కిలోల కేక్‌ను డప్పులు, వాయిద్యాల మధ్య బాణాసంచా పేలుస్తూ పట్టణంలో ఊరేగించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాజంపేట పార్లమెంటు టీడీపీ నాయకుడు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చిన్నమండెంలో టీడీపీ నాయకులు అభిమానులు కేక్ కట్ చేశారు. బాణాసంచా పేలుస్తూ.. మంగళవాయిద్యాల నడుమ ఆయనకు అభిమానులు స్వాగతం పలికారు. రాయచోటి పట్టణంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. టీడీపీ నాయకుడు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బండపల్లె సమీపంలోని ప్రేమాలయం అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మదనపల్లె పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగళ్లు నాలుగురోడ్ల కూడలిలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ములకలచెరువులో ప్రముఖ పారిశ్రామికవేత్త, టీడీపీ నాయకుడు దాసరిపల్లె జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 41 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ఆయన ఇంట్లో దాదాపు 700 మందికి పైగా అన్నదానం చేశారు.



మదనపల్లెలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్

అంగళ్లులో టెన్షన్..టెన్షన్... : అంగళ్లు మూడురోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించి, నారా లోకేశ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. అయితే లోకేశ్ జన్మదిన వేడుకలకు, ర్యాలీకి పోలీసుల అనుమతులు లేవని వేడుకలను నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు పలువురు టీడీపీ నేతలను హెచ్చరించారు. కూడలిలో డీఎస్పీ కేశప్పతో పాటు సీఐ శివాంజనేయులు ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. దాదాపుగా రెండు గంటలకు పైగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్‌ను కార్యక్రమానికి రానివ్వకుండా అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించగా ఆయన ద్విచక్రవాహనంలో అంగళ్లు కూడలికి చేరుకుని అక్కడికి భారీగా చేరుకున్న టీడీపీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ స్థాయిలో కార్యకర్తల నడుమ ర్యాలీ నిర్వహించారు.

సమస్యలకు నిలయంగా.. అసాంఘికాలకు అడ్డాగా...

- జమ్మలమడుగు రైల్వేస్టేషన్ దుస్థితి
- మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక అవస్థలు
- రైల్వేస్టేషన్ దారిలో వెలగని విద్యుత్తు దీపాలు
- తాగుబోతులు, జూదరులకు అడ్డాగా..
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

జమ్మలమడుగు, జనవరి 23: జమ్మలమడుగు రైల్వేస్టేషన్ సమస్యలకు నిలయంగా.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రైల్వేస్టేషన్‌లో మరుగుదొడ్లు, బాత్ రూములు, తాగడానికి మంచి నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టాయిలెట్లలో నీటి వసతి లేక తలుపులు వేసి ఉంచడంతో అలంకారప్రాయంగా మారాయి. అధికారులను అడిగితే ఎదురు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక మంచినీటి కొళాయిలు పాడై పోయినా పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలు తాగుబోతులు, జూదరులకు అడ్డాగా మారిపోయిందని.. ప్రయాణికుల భద్రతకు దిక్కు లేకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జమ్మలమడుగు పట్టణం నుంచి నగర పంచాయతీ కార్యాలయం మీదుగా.. నాగులకట్ట వీధిలోని చౌడేశ్వరీదేవాలయం వద్ద నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే దారిలో విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొంది. దీంతో రాత్రివేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై అనేకసార్లు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు ప్రశ్నించినా... ప్రజాసంఘాల నాయకులు అనేకసార్లు విద్యుత్తు బల్బులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించడం లేదని వాపోతున్నారు.

ప్రొద్దుటూరు రోడ్డు నుంచి బైపాస్ మీదుగా తాడిపత్రి వైపు వెళ్లే వాహనాలు.. పట్టణంలో నుంచి వెళ్లే వాహనాలు రైల్వేస్టేషన్ మీదుగా తిరుగుతుంటాయి. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో, క్వార్టర్స్ ప్రాంగణంలో, స్టేషన్ ఎదురుగా తదితర చోట్ల మద్యం ప్రియులు, జూదరులకు నిలయంగా మారింది. నగర పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి వెళ్లే దారిలో బైపాస్‌కు సమీపాన, క్వార్టర్స్ ప్రాంతంలో జూదరులు జూదం ఆడుతుంటారు. ఇక కొందరు తాగుబోతులు ఎప్పుడు పడితే అప్పుడు మద్యం తాగుతూ వీరంగం సృష్టిస్తుంటారు. దీంతో రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు రాత్రివేళల్లో తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు.

ఇప్పటికైనా రైల్వేస్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ స్పందించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యలకు సంబంధించి స్టేషన్ మాస్టర్ గవాస్కర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా నీళ్లు లేవు.. అధికారులకు చెప్పినా స్పందించడంలేదు. మేము ఏమి చేయాలనే సమాధానం ఇచ్చారు.


జమ్మలమడుగు రైల్వేస్టేషన్


నిరుపయోగంగా మారిన టాయిలెట్లు


రైల్వేస్టేషన్ రోడ్డులో అలంకారప్రాయంగా విద్యుత్తు స్తంభాలు

అప్పులబాధ తాళలేక యువరైతు ఆత్మహత్య


సుధాకర్ మృతదేహం వద్ద విలపిస్తున్న భార్య, బంధువులు

దువ్వూరు, (మైదుకూరు), జనవరి 23: కుటుంబ జీవనం కోసం కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్న ఓ యువ రైతు.. ఆశించిన రీతిలో పంట దిగుబడులు రాక అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం దువ్వూరు మండలం కానగూడూరులో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు... కానగూడూరుకు చెందిన తోట సుధాకర్ (35) భార్య ఇద్దరు పిల్లలతో గ్రామంలో నివశించేవారు. వ్యవసాయంపై ఆసక్తితో గత కొనేళ్లుగా 2.5 ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని జీవనం గడిపేవారు. అయితే గత మూడేళ్లుగా వ్యవసాయంలో అనుకున్న రీతిలో దిగుబడులు రాలేదు. వ్యవసాయాన్ని నమ్ముకున్న వారు చేడిపోరులే అనే నమ్మకంతో పూల సాగు చేశాడు. ఇటీవల కురిసిన తుఫాన్ వర్షాలకు పూలతోట దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో అప్పులు ఇచ్చిన వారి నుంచి వత్తిడి పెరగడంతో చేసేదీ లేక ఇంట్లో ఉన్న ప్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దాదాపు రూ.10 లక్షలు అప్పులున్నాయని.. ఈ బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సుధాకర్ తండ్రి సుబ్బరాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

గాలివీడు, జనవరి 23: మండలంలోని పేరంపల్లె పంచాయతీ పెడకంటి కొత్త పల్లెకు చెందిన గీతారాణి (35) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్లు సీఐ జీవన్ గంగాధర్‌బాబు తెలిపారు. సీఐ వివరాల మేర కు... గీతారాణికి పది సంవత్సరాల క్రితం వివాహం కాగా.. భర్తతో విడిపోయింది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. గీతారాణి గాలివీడులో నివాసం వుంటోంది. కొడుకు పండుగల సమయంలో కూడా తన వద్దకు రాకపోవడంతో మనస్తాపం చెందిన గీతారాణి తన సొంత ఊరు అయిన పెడకంటి కొత్తపల్లికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లెకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- 86 గ్రాముల బంగారం, రూ.1.5 లక్షలు స్వాధీనం


అరెస్టు చేసిన నిందితులతో పోలీసులు

గాలివీడు, జనవరి 23: దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగాధర్‌బాబు పేర్కొన్నారు. సీఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే.. తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన విక్రమ్ పలని, కుమార్ ఆదిత్య అనే ఇరువురు తరచూ దొంగతనాలకు పాల్పడేవారు. గృహాల్లో ఎవ్వరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి ఇంటిలోని నగదు, బంగారాన్ని దొంగతనం చేసేవారు. డీఎస్పీ ఆదేశాల మేరకు వీరిపై ప్రత్యేక నిఘా ఉంచిన ఎస్ఐ వెంకటశికుమార్, సిబ్బంది అల్తాఫ్, ఈశ్వర్‌నాయక్, షఫీలతో కలిసి దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 86 గ్రాముల బంగారం, రూ.1,50,000ల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని లక్కిరెడ్డిపల్లె కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ తెలిపారు. వీరిద్దరిపై సంబేపల్లె పోలీస్‌స్టేషన్‌లో కూడా గతంలో కేసు నమోదై ఉందన్నారు.

తుపాకీతో బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

సింహాద్రిపురం, జనవరి 23: తుపాకీతో బెదిరించి చంపుతామన్న ముగ్గురు వ్యక్తులపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్‌కే రోషన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. బిదినంచెర్ల గ్రామానికి చెందిన చెన్నకేశవరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మునిరెడ్డి అనే వ్యక్తులు పీబీసీ కాలువపై ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.

ఈ నేపథ్యంలో బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన అన్నవరం కృష్ణార్జున రెడ్డి తోటవద్ద రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్స్‌కవేటర్‌తో గట్టులో కట్టవ పీకేందుకు ప్రయత్నం చేయగా వారి మధ్య వివాదం చెలరేగింది. దీంతో చెన్నకేశవరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడి, మునిరెడ్డిలు తుపాకీతో చంపుతామని బెదిరించినట్లు అన్నవరం కృష్ణార్జునరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : జేసీ


జిల్లా ఆసుపత్రి సమీక్షా సమావేశంలో పాల్గొన్న జేసీ గణేష్

పొద్దుటూరు, జనవరి 23: పేదలు ఎక్కువగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్బంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు గత ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు ఆసుపత్రిలో ఎంత మంది రోగులకు వైద్య సేవలు (ఓపీ కుటుంబ నియంత్రణ, ప్రసవాలు, ఆపరేషన్లు), వైద్య పరీక్షలు (రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు, ఎంఆర్‌ఐలు) నిర్వహించింది తెలియజేశారు. ముఖ్యంగా ఆసుపత్రులకు విరాళాలు ఇచ్చిన వారి వివరాలు, అందించిన పరికరాల గురించి వివరించారు. ఆసుపత్రిలో పనిచేసే శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది పనితీరుపై చర్చించారు. వారిని సూపర్‌వైజ్ చేయడానికి ప్రత్యేకంగా సూపర్‌వైజర్ లేడని తెలిపారు. కానీ ఖాళీగా వుండే వారికి సూపర్‌వైజింగ్ పనులు అప్పగించమని జేసీ తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులతో సహా ఇతర సిబ్బంది ఎంతమంది ఖాళీలు ఉన్నయో తెలిపారు. ఆసుపత్రిలో వివిధ పనుల కోసం అయిన జమాఖర్చుల గురించి జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. గతంలో కంటే ఇప్పటికి సేవలు అందించటంలో కొంత మెరుగుపడిందని తెలిపారు. సమీక్షా సమావేశంలో డీసీహెచ్ఎస్ హిమదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, ఇన్‌చార్జ్ ఆర్ఎంవో డాక్టర్ పి.రూపానంద్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మహేష్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ శరత్‌చంద్రారెడ్డి, నర్సింగ్ సూపరింటిండెంట్ రాణమ్మ, ఆసుపత్రి కమిటీ సభ్యులు నరాల మల్లికార్జునరెడ్డి ధనలక్ష్మి, వల్లంకొండు శివసత్యనారాయణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండి లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

కారు ఢీకొని స్కూటరిస్టు దుర్మరణం



కడప (క్రైం), జనవరి 23: కడప నగరం బైపాస్ రోడ్డులోని చలమారెడ్డిపల్లె క్రాస్ సమీపంలో మంగళవారం కారు ఢీకొనడంతో స్కూటరిస్టు అక్కడికక్కడే మృతి చెందినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పరిధిలోని బుడుగుంటపల్లెకు చెందిన తురక ఓబులేసు (47) సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో కడపకు వచ్చాడు. రింగు రోడ్డులో వెళుతుండగా చలమారెడ్డిపల్లె క్రాస్ వద్దకు రాగానే ఓ కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓబులేసు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

దత్తాపురంలో వివాహిత ఆత్మహత్య

కొండాపురం, జనవరి 23: మండలంలోని దత్తాపురం ఎస్సీ కాలనీకి చెందిన సుబ్బలక్షుమ్మ(37) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. సుబ్బలక్షుమ్మకు రంగనాథ అనే వ్యక్తితో పెళ్లయి 16 ఏళ్లయింది. పిల్లలు లేకపోవడం భర్త తాగుడుకు బానిసకావడంతో ఇంట్లో ఉరివేసుకొని మృతిచెందినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈమెకు తల్లిదండ్రులు లేరని, మృతురాలి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పురిటిబిడ్డ మృతి.. ఎంఎస్‌కు ఫిర్యాదు

మదనపల్లె టౌన్, జనవరి 22: మదన పల్లె ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం ఉదయం పుట్టినబిడ్డ మృతి చెందడంతో బాధితులు ఆస్పత్రి మెడికల్ సూపరిం టెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. బి.కొత్తకో ట మండలం బీరంగి పంచాయతీ జర పల్లెకు చెందిన నరేష్, అలివేలు దంప తులు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. తొలిసారి గర్భిణి అయిన అలి వేలు(24) కాన్పుకోసం పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి వెళ్లింది. అక్కడ కాన్పు కష్టమవుతుం దని, ఓ నెగటివ్ రక్తం అవసరం అవుతందని చెప్పడంతో 108 వాహనంలో అలివేలును మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇక్కడ అమెను పరీక్షించిన వైద్యులు సెలైన్ ఎక్కించి నొప్పులు ఎక్కువైతే చెప్పమని పక్కనే ఉన్న గదిలో పడుకున్నారు. కాగా వేకువ జామున అలివేలుకు నొప్పులు ఎక్కువ కావడంతో డాక్టర్‌ను పిలవాలని నర్సులకు చెప్పారు. అక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులే కాన్పు చేశారు. కాని పురిటిలోనే మగబిడ్డ మృతి చెందడంతో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని నరేష్, కుటుంబీకులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు.

విషయం తెలుసుకున్న టు టౌన్ పోలీసులు, మెడికల్ సూపరింటెండెంట్ పద్మాంజలి బాధితులను పిలిచి విచారించారు. బిడ్డ బరువు తక్కువ ఉండటం వల్లనే మృతిచెందాడని చెప్పారు. దీనిపై పోలీసు లకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు నరేష్ పట్టుబట్టారు. చివరికి డాక్టర్ ప్రసాదరాజు, ఇతర వైద్యులు నరేష్‌కు నచ్చజెప్పి సమస్యను సర్దుమణిగించారు.

టీడీపీ నేతల రిమాండ్‌ను తిరస్కరించిన మెజిస్ట్రేట్

నోటీసులిచ్చి స్టేషన్ నుంచి వదిలేసిన పోలీసులు

ప్రొద్దుటూరు, జనవరి 23: టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి ఆయన కుమారుడు అరుణ్‌తేజతో పాటు మరో ముగ్గురిపై నమోదైన కిడ్నాప్ కేసు రిమాండ్‌ను మెజిస్ట్రేట్ తిరస్కరించారు. కేవలం వారికి నోటీసు ఇచ్చి పంపాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని కొంపల పుల్లన్న వీధికి చెందిన మహబూబ్‌బాషా డబ్బులు బాకీ ఉండటం తో ఆమొత్తాన్ని చెల్లించాలని ఆవుల దస్తగిరి అడుగగా వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీ సు స్టేషనుకు వెళదాం పదా అని మహబూబ్ బాషా ద్విచక్ర వాహనంలో త్రీటౌన్‌పోలీసు స్టేషనుకు వచ్చారు. దస్తగిరి కూడా స్టేషనుకు వెళ్లాడు. అంత లోనే తన సోదరుడు ఆవుల దస్తగిరి ఆయన కుమా రుడు మరికొందరు కిడ్నాప్ చేశారంటూ మహబూబ్ బాషా సోదరుడు జమాల్ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆవుల దస్తగిరితో పాటు నలు గురిపై కేసు నమోదు చేశారు. వీరందరినీ పోలీసులు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచడంతో కేసు వివ రాలు పరిశీలించిన జడ్జి రిమాండుకు పంపకుండా వారికి 41 నోటీసులు ఇచ్చి పంపాలని ఆదేశించారు. దీంతో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు నోటీసులు ఇచ్చి స్టేషను నుంచి విడుదల చేశారు.

50 మద్యం బాటిళ్లు పట్టివేత

వేంపల్లె, జనవరి 23: వేంపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 50మద్యం బాటిళ్ల పట్టుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు సీఐ చాంద్‌బాష తెలిపారు. మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తూ మద్యంతో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐలు తిరుపాల్‌నాయక్, ప్రవీణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

సంబేపల్లె, జనవరి 23: సంబేపల్లె కస్బా పాండు రాజులబండ వీధిలో మంగళవారం అక్రమంగా బ్లాకులో అమ్ముతున్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. 180 మిల్లీలీటర్ల లిక్కర్ బాటిళ్ల అమ్ము తుండగా వారిని అదుపులోకి తీసుకొని 20 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చ నున్నట్లు తెలిపారు. బ్లాక్‌లో మద్యం అమ్మినా, కొన్నా నేరమేనని.. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదు

- బీటెక్ రవి సమక్షంలో పలువురు టీడీపీలో చేరిక

వేంపల్లె, జనవరి 23: రాబోవు ఎన్నికల్లో వైసీపీ పతనం తప్పదని టీడీపీకి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలంతా సి ద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తెలిపారు. మండలంలోని కత్తలూరు గ్రామంలో వైసీపీకి చెందిన పలు కుటుంబాలు టీడీపీలో మంగళవారం చేరాయి. బీటెక్ రవి టీడీపీ కండువా వేసిపార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఉపసర్పంచు వీరభైరవరెడ్డి, నాగసుబ్బయ్య, శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి తదితర కుటుంబాలకు చెందిన వారు చేరారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఒక్క చాన్స్ ఇవ్వండి: బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 23: పులివెందులలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తానని ఒక్క చాన్స్ ఇవ్వండి అంటూ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రజలను కోరారు. మంగళవా రం పట్టణంలోని పలు ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ, బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి, టీడీపీ నాయకులు, మండల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.


టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

వైవీయూలో ప్రారంభమైన పీజీ సెమిస్టరు పరీక్షలు


పరీక్షలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి

కడప (ఎడ్యుకేషన్), జనవరి 23: వైవీయూ పీజీ విద్యార్థులకు మూడో సెమిస్టరు పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ ఎంటీఏ, ఎంపీఈడీ, ఎంసీఏ, పీఎఫ్ఏ విద్యార్థులు యూనివర్శిటీ ప్రాంగణం ఆర్ట్ బ్లాక్, సైన్స్ బ్లాక్, గురుకుల బ్లాక్‌లలో పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలను ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్లు క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యాలయ పరీక్ష నియంత్రణ అధికారి ప్రొఫెసరు ఎన్.ఈశ్వర్‌రెడ్డి పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలిరోజు నామ్‌కోర్ పరీక్షలకు 700 మంది విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం నుంచి 900 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపల్ స్పష్టం చేశారు.

పూర్తయిన ఏహెచ్‌ఏ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

- నేటి నుంచి నియామక పత్రాలు అందజేత

కడప(రూరల్) జనవరి 23 : ఉమ్మడి కడప జిల్లాలో అనిమల్ హస్బండరీ అసిస్టెంట్(ఏహెచ్‌ఏ) పోస్టుల భర్తీకి సంబంధించి కడప జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు రెండు రోజుల పాటు చేపట్టిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. సోమవారం మొదటి రోజు 59 మంది సర్టిఫికెట్లను పరిశీలించగా.. మంగళవారం 126 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తైన అభ్యర్థులకు నేటి నుంచి రెండు రోజుల పాటు 24, 25వ తేదీలలో నిమామక పత్రాలను అందజేయనున్నారు. తదుపరి ఫిబ్రవరి 1వ తేదీ తరువాత కొత్తగా నియామకం అయిన ఏహెచ్‌ఏలకు పోస్టింగ్ ఇవ్వనున్నామని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి శారదమ్మ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.1,00,116 విరాళం

సీకేదిన్నె, జనవరి 23: మండలంలోని బయనపల్లె అభయ ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి మాదా వెంకటక్రిష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళంగా అందించారు. బయనపల్లెలోని అభయ ఆంజనేయస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ కమిటీ సభ్యులు మాదా వారది కుటుంబ సభ్యులను కలువగా వారు సానుకూలంగా స్పందించి పై మొత్తాన్ని ఆలయానికి చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, క్రిష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


బావిలో పడిన ఆటో

వల్లూరు, జనవరి 23: కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని తోళ్లగంగనపల్లె వద్ద మంగళవారం బర్రెను తప్పించబోయి ఆటో బావిలో పడింది. ఈ సంఘటనలో ప్రయాణికులతో పాటు డ్రైవరు సురక్షితంగా బయటపడ్డాడు. స్థానికుల కథనం మేరకు వల్లూరు నుంచి కడప వెళుతున్న ఆటో తోళ్లగంగనపల్లె సమీపంలోకి రాగానే ఎనుము అడ్డం రావడంతో ఈ ప్రమాదం సంభవించిందని అన్నారు. బావిలో పడినా ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ప్రొద్దుటూరు కోర్టుకు సినీ నిర్మాత బండ్లగణేష్

ప్రొద్దుటూరు, జనవరి 23: చెక్‌బౌన్స్ కేసులో సినీ నిర్మాత బండ్ల గణేష్ మంగళవారం ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. గతంలో ప్రొద్దుటూరుకు చెందిన పలువురు వ్యాపారుల వద్ద ఆయన ఫైనాన్స్ తీసుకున్నారు. బాకీలోకి వ్యాపారులకు ఇచ్చిన చెక్కులు గణేష్ ఇచ్చారు. అయితే ఆచెక్కులు బౌన్స్ అయ్యాయి. దీంతో వ్యాపారులు కోర్టును ఆశ్రయించారు. గతంలో కూడా బండ్ల గణేష్ పలుమార్లు చెక్‌బౌన్స్ కేసులో ప్రొద్దుటూరు కోర్టుకు హజరయ్యారు.

వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడండి

కురబలకోట, జనవరి 23: తంబళ్లపల్లె నియోజవర్గం లో వైసీపీ ప్రభుత్వ అరాచకపాలనకు రోజులు దగ్గర పడ్డాయని, మరో రెండు నెలల్లో టీడీపీ,జనసేన ప్రభు త్వం అధికారంలోకి వస్తుందని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండ లంలోని అంగళ్లులో జరిగిన జయహో బీసీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నియోజకవర్గంలో దౌర్జన్యాలు, గుండాయిజం పెరిగిపో వడంతో పేదలు, సామాన్యులు స్వేచ్ఛగా బతకలేకపోతున్నారన్నారు. బీసీ సాధికార యాత్ర పేరుతో వైసీపీ నాయకులు బస్సుయాత్ర చేపట్టి బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ప్రశాంత వాతావరణానికి మారుపేరైన తంబళ్లపల్లెను అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవుడు, పేదల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడిని సీఎం చేయడమే ధ్యేయమన్నారు. పరిశీలకుడు గురవారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ తదితరులు పాల్గొన్నారు.


రాయచోటి: కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచుతున్న సుగవాసి ప్రసాద్‌బాబు


ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


చిన్నమండెం: కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బాలసుబ్రమణ్యం


రాజంపేట: చమర్తి జగన్‌మోహన్‌రాజుకు కేక్ తినిపిస్తున్న టీడీపీనేతలు

యువతకు ఆశా కిరణం నారా లోకేశ్

● జన్మదిన వేడుకల్లో టీడీపీ నేతలు


రాజంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న గంటా నరహరి

రాజంపేట, జనవరి 23 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతకు ఆశా కిరణం అని పలువురు నేతలు అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా టీడీపీ నేత గంటా నరహరి ఆధ్వర్యంలో పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన లారీలో ఆయన నిలువెత్తు కటౌట్ పెట్టి, 500 కిలోల కేకును ఊరేగించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ కేకును కట్ చేసి పంచిపెట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, జిల్లా కార్యదర్శి నాగమునిరెడ్డి, సీనియర్ నాయకులు బాపనయ్య నాయుడు, పిడికిటి సంతోష్, అంజన్‌రాజు, జిల్లా మహిళా కార్యదర్శి వాణి, బీసీ నాయకులు గంజి సుబ్బరాయుడు, మైనా రిటీ నాయకులు పాల్గొన్నారు. టీడీపీ రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 300 మంది రక్తదానం చేసినట్లు టీడీపీ నేతలు తెలిపారు. భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. టీడీపీ మహిళాధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి సుబ్రమణ్యం నాయుడు, కూచివారిపల్లె నాయకులు మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు. మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. రాజంపేట బార్ అసోసియేషన్ ప్రాంగణంలో టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి నినాదాలు చేశారు.

రాయచోటిటౌన్: టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఖాదర్‌హుస్సేన్, ఖలీల్, మాజీ కౌన్సిలర్ సహదేవ, మన్నేరు రామాంజనేయులు, రాజశేఖర్, అఫ్రోజ్, బడిశెట్టి రవి, కిశోర్, మండ్ల సతీశ్, టీఎన్ఎస్ఎఫ్ కటారు శివప్రసాద్, కొట్టే ప్రవీణ్ మైనార్టీ నేతలు మయాన ఇర్షాద్‌ఖాన్, ఖాదర్‌బాషా, రోటరీ షారూఖ్‌బాషా, లారీ బాషా, అన్వర్, ముత్తుకూరు రఫీ, నాగేంద్ర, పాత రాయచోటి మస్తాన్ పాల్గొన్నారు. బోస్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో గాజుల ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్‌వలి, సంబేపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్య యాదవ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి హుస్సేన్, పెమ్మాడపల్లె సర్పంచ్ పల్లపు వాసు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహబూబ్ అలీఖాన్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు అతావుల్లా, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఎస్ఎండీ రఫీ, కార్యనిర్వాహక కార్యదర్శి అబీద్, హాజీ మల్బార్ పాల్గొన్నారు. ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, సురేంద్ర, శివారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: టీడీపీ కార్యాలయంలో మండలటీడీపీ అధ్యక్షుడు కొమ్మా శివ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు, తిమ్మిశెట్టిపల్లె మణి, చప్పిడి బాబు, ఆరే సుధాకర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, దళిత నాయకులు తేనేపల్లి చిన్నా, పుల్లేల రమేష్, ఇనమాల మధు, నగిరిపాటి రేవతి, మెహతాజ్, దుద్యాల అనితదీప్తి, బాలు ఇందిరమ్మ పాల్గొన్నారు.

గాలివీడు: మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పూలుకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు చిన్నపరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, సుబ్బారెడ్డి, వక్ఫ్‌బోర్డు మాజీ మెంబర్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నాగేశ్వరరావు, రాఘవులు, వీరారెడ్డి, బండి అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వీరబల్లి: మండల కేంద్రంలో టీడీపీ సీనియర్ నాయకుడు తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. తుమ్మల రమేశ్, వెంకటేశ్‌నాయుడు, అంజి, గిరిబాబు, కిశోర్, భాస్కర్, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

చిన్నమండెం: మండల కేంద్రంలోని పటాకుల గోడౌన్ ఎదురుగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్‌ఖాన్, సైఫుల్లా, సిద్దయ్య, బాలచంద్రయాదవ్, రవి, వాజిద్, బీసీ నాయకులు, మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వీరబల్లి: రాజంపేటలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి వీరబల్లి మండలం నుంచి మండల టీడీపీ అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, సర్పంచ్ నాగార్జునాచారి, సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, అమరేశ్వర్‌రాజు, బీసీ నాయకులు జయరాంయాదవ్, తాటిగుంటపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌రాజు, నందకుమార్‌నాయుడు, దుర్గం ఆంజనేయులు, సాయి, సుధాకర్, రామకృష్ణ, తెలుగు యువత నాయకులు సాయిరాంరాజు, పవన్‌కల్యాణ్, కేవీపల్లె రమణ, చందు, మహేశ్, కిరణ్, శంకర్‌లతో పాటు అన్ని గ్రామాల నుంచి తరలివెళ్లిన పార్టీ అభిమానులు ఆ శిబిరంలో రక్తదానం చేశారు. రక్తదాతలకు జగన్‌మోహన్‌రాజు సర్టిఫికెట్లు అందజేశారు.

ఓబులవారిపల్లె : ముక్కా సాయివికాస్‌రెడ్డి ఆధ్వర్యం లో భారీ కేకును కట్ చేశారు. వేణుగోపాల్‌రెడ్డి, పున్నాటి వాసుదేవ రెడ్డి, పోలిన శివయ్యానాయుడు, సర్పంచ్ అరవ శ్రీధర్, గద్దె పెంచలయ్య, చింతు రాజారెడ్డి, సాలవ రమణరాజు, బీసీఆర్ మస్తాన్ పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : మండల కేంద్రంలోని టీడీపీ జెండా వద్ద కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కొమరా వెంకటనరసయ్య, కొత్తపల్లి శ్రీనివాసులు, భోగ శంకరయ్య, సుభాన్ బాష, నఫీల్లా, మోదుగుల హరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నందలూరు : మండల టీడీపీ నేతలు గంగనపల్లి శ్రీనివాసులు, పునగానిరాము యాదవ్ కేకును కట్ చేసి పంచిపెట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, తాటి సుబ్బరాయుడు, మోడపోతుల రాము, గంధం గంగాధర్, జ్యోతి శివ, సురేష్ శ్రీను, ఆచారి శ్రీను, బుర్ర సుబ్బరాయుడు, గణపతి నగర్ యూత్ సిద్దు, కిరణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరు : టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జి కె.నాగేశ్వరయ్య నాయుడు అధ్యక్షతన రెండు కేకులు కట్ చేశారు. కంభాలకుంట హరిజనవాడలో వై.సాయికుమార్ రెడ్డి అధ్యక్షతన దళిత యువకులు కేకు కట్ చేశారు. మొలకల మల్లయ్య, కొత్తపెద్ద కృష్ణయ్య, సిద్దవరం యానాదయ్య, ఎస్.రాంప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి ప్రజాప్రతినిధులు గైర్హాజరు

సుండుపల్లె, జనవరి 23: మండలంలోని ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ఎంపీపీ రాజమ్మ తెలిపారు. మంగళవారం సుండుపల్లె ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ 14 గ్రామ పంచాయతీల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే పరిష్కరిం చాలన్నారు. ఏపీవో మాలిక్‌బాషా మాట్లాడుతూ వేసవిలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించేందుకు కృషి చేస్తున్నా మన్నారు. పశు సంవర్ధకశాఖ ఏడీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పింఛా, రాయవరంలలో పశువైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జెడ్పీటీసీ ఇస్మాయిల్ , ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు, 8 మంది సర్పంచు లు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీడీవో రామచంద్ర, ఏవో మహ బూబ్‌బాషా, ఏపీవో మాలిక్‌బాషా పాల్గొన్నారు.

అధికారులు గైర్హాజరైతే చర్యలు తప్పవు

పుల్లంపేట, జనవరి 23: మండల సర్వసభ్య సమావేశాలకు అధికారులు గైర్హాజరైతే చర్యలు తప్పవని ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. గతంలో కూడా హెచ్చరించామని తీరు మార్చుకోకపోతే సస్పెండ్ చేయిస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని లోడును బట్టి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి కరెంటు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, వైస్ ఎంపీపీ జయశంకర్, దార్ల రామనాధం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యం


టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

ఒంటిమిట్ట, జనవరి 23 : గ్రామ స్వరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యమ వుతుందని రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండల పరిధిలోని రాచగుడిపల్లె గ్రామ పంచాయతీ, సీతాపురం గ్రామం బీసీ కాలనీ, బీసీ కాలనీలో వైసీపీకి చెందిన 100 కుటుంబాలను టీడీపీ పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్‌ను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే బీసీలకు ఒక మంచి పని చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలు, నా బీసీలు నా మైనారిటీలు అంటూ జగన్‌మోహన్‌రెడ్డి కొత్తరాగం అందుకున్నాడని, పథకాలు, కార్పొరేషన్లు పెట్టాను ఉద్ధరిస్తాను అని ఊదరగొట్టాడని, ఇలా అన్ని వర్గాలను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మౌనం వహిస్తే దుర్మార్గులు రాజ్యం ఏలుతారని, ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును సీఎంగా గెలిపించుకోవాలని తెలియజేశారు. కుమారి శివారెడ్డి, మామిళ్ల శ్రీహరి, యువనాయకులు హరినాథ్‌రెడ్డి, సాలాబాదు సుబ్బారెడ్డి, బి.రాజశేఖర్, జి.శివ శంకరయ్య, పాలెం రాజా, పాలెం బాబు, పాలెం ఖాదర్‌వలీ, పాలెం నబీ, రసూల్, జి.శివయ్య, జి.మునెమ్మ, జి.పెద్ద అయ్యవారయ్య, కె.రాము, వీధి, శేషయ్య, శివ కోటయ్య, ఎన్.నాగమునయ్య, కె.నాగమునయ్య, కె.సురేంద్ర పాల్గొన్నారు.



'కౌన్సిలర్ల మాటలకు విలువ లేదా?'

రాయచోటిటౌన్, జనవరి23: తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని చెబితే పట్టించుకోకపోతే ఎలా అని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాను ప్రశ్నించారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన 19వ వార్డు కౌన్సిలర్ మూడే జగనన్ననాయక్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్‌తో పాటు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఈ సందర్భంగా మాసాపేట 2వ వార్డు కౌన్సిలర్ భర్త శ్యాంప్రసాద్, 4వ వార్డు కౌన్సిలర్ కొలిమి హారూన్‌బాషా, కొలిమి చాన్‌బాషా, సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో తాము ఉన్నామా లేదా అని ప్రశ్నించారు. ఏవైనా సమస్యలు పరిష్కరించాలని కోరితే చైర్మన్ గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోతే, ప్రజలకు ఏమని సమాధానం ఎవరు చెప్పాలని నిలదీశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ నిధులతో పాటు, ఆదాయానికి అనుగుణంగా అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయిస్తున్నామన్నారు. సభ్యులకు తెలియకుండా పనులు చేయాల్సిన అవసరం లేదని, సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం


మాట్లాడుతున్న సురేంద్రయాదవ్

రామాపురం, జనవరి 23: బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని రాజంపేట టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా అన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి ఇంట్లో మంగళవారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథ కాలను అమలు చేశాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుం చి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నాయకులపైన దాడులు చేసి, అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారన్నారు. రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు దివ్య కుమార్‌రెడ్డి, రాయ చోటి టీడీపీ బీసీ అధ్యక్షుడు వాసు, రామాపురం మండల క్లస్టర్ ఇన్‌చార్జి చింతపిచ్చల రామకృష్ణగౌడ్, మైనార్టీ నాయకుడు మహ తబూబ్‌బాషా, భవనం వెంకట్రామిరెడ్డి, సురేంద్ర, హరిప్రసాద్, రామాపురం తెలుగు యువత అధ్యక్షులు నాగ భూషణ్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అజం తదితరులు పాల్గొన్నారు.



నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి


నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నేతలు

రాయచోటిటౌన్, జనవరి 23: నేతాజీ సుభాశ్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు డాక్టర్ పాలగిరి శ్రీనివాస్‌కుమార్‌రాజు, జిల్లా కార్యదర్శి ఆనంద గజపతిరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలాజీయాదవ్, హనుమాన్‌నాయక్, లక్ష్మి నారాయణ, రెడ్డినాయక్, అర్జున్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి నాగరాజు, తోట నగేష్, శ్రీనివాసులు, రమణ, సూర్యచంద్ర ప్రసాద్‌రాజుపాల్గొన్నారు.

చిట్వేలి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం వద్ద నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈవో శంకరయ్య, మానవత అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి మునిరావ్, సభ్యులు రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సత్యనారాయణ నాయుడు, తేజ, సాయికృష్ణ, సురేంద్ర, నితిన్, నాగరాజు, బాలాజీ, రకీబ్, శేఖర్ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బీసీ ఫ్రంట్ కన్వీనర్‌గా నరసింహ

రాజంపేట, జనవరి 23: ఆల్‌ఇండియా బీసీ ఫ్రంట్ కన్వీనర్‌గా రాజంపేటకు చెందిన కె.ఎం.ఎల్.నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులుగా హైదరాబాదులో జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రీతంసింగ్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. సామాజిక కార్యక్రమాల్లో నరసింహ సేవలను గుర్తిస్తూ ఆయనకు ఈ పదవిని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియమించిన జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రా.. కదలిరా బహిరంగ సభ వాల్‌పోస్టర్ల విడుదల

రాయచోటిటౌన్, జనవరి23: ఈ నెల 27న అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో జరగనున్న రా కదలిరా బహిరంగ సభకు సంబంధించి కాటిమాయకుంట మాజీ సర్పంచ్ కొండా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించిన 10 వాల్‌పోస్టర్లను మంగళవారం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విడుదల చేశారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జయరాంరెడ్డి, సురేంద్రరెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

రాయచోటిటౌన్, జనవరి 23: నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, సీపీఐ నేతలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నేతాజీ సర్కిల్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యావేత్తలు, ఉద్యమకారులతో సంతకాలు సేకరించారు. వివిధ పార్టీలు, సంఘాల నేతలు పీఎల్ నరసింహులు, రవీంద్రారెడ్డి, జాబీర్, రెడ్డెయ్య, సాంబశివ, బుక్కే విశ్వనాథనాయక్, శంకర్‌నాయక్, వంగిమళ్ల రంగారెడ్డి పాల్గొన్నారు.

అంగీకరించిన అంశాలు అమలు చేయాలి

రాయచోటిటౌన్, జనవరి23: అంగన్‌వాడీల డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ (ఏఐటీయూసీ) అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కోరారు. అంగన్వాడీలు 42 రోజుల పోరాటం అనంతరం ప్రభుత్వంతో చర్చలు సఫలం అయిన సందర్భంగా మంగళవారం వారు రాయచోటిలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాటా్డారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు అనురాధ, దుర్గా, విజయ, ఫరీదా, తులసి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీలో కబ్జాలను అరికట్టాలి

రైల్వేకోడూరు, జనవరి 23: మండలంలోని ఎస్.కొత్తపల్లె గిరిజన కాలనీలో కబ్జాలను అరికట్టాలంటూ రైల్వేకోడూరు సీపీఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 50 ఏళ్ల క్రితం ప్రభుత్వం కేటాయించిన భూమిలో గిరిజనులు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారన్నారు. ఓ వ్యక్తి ఆ ప్రాంతం చుట్టూ ఉన్న స్థలాలను కొంచెం, కొంచెం చదును చేసుకుంటూ వస్తుండడంతో కొన్ని రోజులకు గ్రామం మొత్తాన్ని కబ్జా చేసే అవకాశాలు ఉన్నాయని గిరిజనులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ అమరేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఓబులవారిపల్లె మండల కార్యదర్శి చింతపూడి నాగమ్మ, డీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరావు, కోడూరు మండల కార్యదర్శి గంగాపూరి తేజ్‌కుమార్, మహిళా సమాఖ్య కార్యదర్శి తులసి, గ్రామస్తులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి

రైల్వేకోడూరు, జనవరి 23: దళిత గ్రామాల్లో టీడీపీ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని టీడీపీ దళిత నాయకురాలు నగిరిపాటి రేవతి తెలిపారు. మంగళవారం వెంకటరెడ్డిపల్లె, ఉర్లగట్టుపోడు, బిల్లుపాటిపల్లె, తాడేవాండ్లపల్లె, పిట్టావాండ్లపల్లె, తిమ్మిశెట్టిపల్లె, ఓబనపల్లె, యానాదిపల్లె, మార్గోపల్లెల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వేకోడూరు ఎస్సీ నియోజకవర్గం అయినా దళితుడు ఎమ్మెల్యేగా ఉన్నా, దళిత గ్రామాలను పట్టించుకోలేదని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే దళిత గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె జనవరి 23: మండలంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ ఉదయశంకర్ రాజు, ఎంఈఓ చక్రేనాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3వ నెంబరు పోలింగ్ కేంద్రాన్ని బుర్జుపల్లె పాఠశాలకు మార్చామని, త్వరలో అక్కడ అన్ని వసతులు ఏర్పాటు చెయ్యాలని ఆ పాఠశాల ఉపాధ్యాయుడికి సూచించారు. రెడ్డివారిపల్లె, ఎగువ వడ్డెపల్లె, డి రామాపురం, మేడిమాకుల గుంత, బి యర్రగుడి, పాలెం గొల్లపల్లె, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జాండ్రలపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. .ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక


నేతలను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న సాయిలోకేష్, నాగోతు రమేష్‌నాయుడు

రాజంపేట, జనవరి 23: రాజంపేట రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు సాయిలోకేష్ ఆధ్వర్యంలో మంగళవారం వేల్పుల రమణ, చిన్నయ్య, వెంకటేశ్వర రావు, సులేమాన్, శ్రీను తదితరుల ఆధ్వర్యంలో పలువురు బీజేపీలో చేరారు. అనంతరం బీజేపీ పార్లమెంటు కార్యాలయంలో సాయిలోకేష్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, సురేంద్రవర్మ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు సునీతనారాయణవర్మ, మణి, హరిప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి పెంపొందించుకోవాలి

వీరబల్లి, జనవరి 23: స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధులు పెంపొందించుకోవాలని మండల అభివృద్ధి అధికారిణి మల్లీశ్వరి కోరారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు సీసీలు కృష్ణయ్య, కుళ్లాయప్ప, నాగేంద్ర, అకౌంటెంట్ రాజు, సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మిదేవి, కార్యదర్శి లలిత, కోశాధికారి అనురాధ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నందలూరు, జనవరి 23 : ఎస్టీకాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరవపల్లెలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 25న జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు, నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు సయ్యద్ అమీర్, కరీముల్లాఖాన్ తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిరూ. 10వేలు, రెండవ బహుమతి రూ. 7వేలు, మూడవ బహుమతి రూ. 5వేలు, నాల్గవ బహుమతి 3 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీల్లోపు పోటీలో పాల్గొనే జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సీనియర్ క్రీడాకారులు పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్ ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9000527227, 8309199305, 9866015602 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

రాయచోటిటౌన్, జనవరి23: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బహుజన టీచర్స్ అసోషియేషన్ నేతలు అబ్దుల్‌రజాక్, ఆర్.రవిశంకర్, వెంకట్రమణ, నాగార్జున, నిరంజన్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాయచోటి రెవెన్యూ అధికారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

కాలేయ సమస్య చికిత్సకు ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, జనవరి 23: మండలంలోని గాదెల పంచాయతీ కొత్తపల్లి అరుంధతివాడకు చెందిన పోలి శ్రీనివాసులుకు లివర్ సంబంధిత వ్యాధి చికిత్స కోసం రూ. 30 వేల చెక్కును ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ మంగళవారం అందజేసింది. ముక్కారూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి దీనిని అందజేశారు.

మాజీ సర్పంచ్ కుప్పాలకు సన్మానం

సిద్దవటం, జనవరి 23 : రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల కోసం పోరాడి రూ. 900 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు మండలంలోని బొగ్గిడివారిపల్లె మాజీ సర్పంచ్, కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్యకు మంగళవారం విజయవాడలో పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వీ.బీ.రాజేంద్రప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా మునిరెడ్డి, చిత్తూరు జిల్లా సింగంశెట్టి సుబ్బరామయ్య, కర్నూలు జిల్లా ప్రతాప్‌రెడ్డి, కృష్ణా జిల్లా మచిలీపట్నం జనసేన పార్టీ నేత గల్లా త్రిమూర్తి, పంచాయతీ రాజ్ చాంబర్ కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

చిట్వేలి జనసేన పార్టీ మండల సమావేశం

చిట్వేలి, జనవరి 23 : జనసేన నేత మాదాసు నరసింహ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, రాయలసీమ జోన్-1 కన్వీనర్ జోగినేని మణి పాల్గొన్నారు.

ముగిసిన ఉరుసు

ఒంటిమిట్ట, జనవరి 23 : మండల కేంద్రంలోని సాధక్ వల్లి దర్గాలో మంగళవారం ఉరుసు నిర్వహించారు. సాయంత్రం పెద్దఎత్తున మహిళలు దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు. కాంట్రాక్టర్ రమణ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ప్రైవేట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాల నిరసన



యూనివర్సిటీ గేట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రైవేట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 23: ప్రైవేట్ డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు మంగళవారం ఎస్వీయూ మెయిన్ గేట్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. పరిపాలనా భవనం వరకూ ర్యాలీ నిర్వహించాయి. వీసీ శ్రీకాంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశాయి. ప్రైవేట్ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ నాయకులు విజయభాస్కరరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, శేషారెడ్డి మాట్లాడుతూ ఏపీసీటీఈ-2024 నోటిఫికేషన్, హ్యాండ్ బుక్ నిబంధనలను పరిశీలిస్తే భవిష్యత్తులో ప్రైవేట్ డిగ్రీ కాలేజీల నిర్వహణ కష్టతరంగా మారే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. బీబీఏ, బీసీఏ, బీహెచ్ఎం కోర్సును నిర్వహించడానికి ఒక్కో కోర్సుకు రూ.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఒక్కో కోర్సుకు ప్రాసెసింగ్ ఫీజు రూ.1.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. లీజుబిల్డింగ్‌లో ఉన్న కాలేజీలు ఒక్క కోర్సుకు రూ.5 లక్షలు కచ్చితంగా చెల్లించాల్సి ఉందన్నారు. ఏ ఇంజినీరింగ్ కాలేజీ అయినా ఎంబీఏ, ఎంసీఏ, బీబీఏ, బీహెచ్ఎం, బీసీఏ కోర్సులు కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. దీనిపై క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా ఏకపక్షంగా నిర్ణయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 31న విజయవాడలో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ప్రైవేట్ డిగ్రీ యాజమాన్యాలకు చెందిన డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీడీసీఎంఎస్ పదవీకాలం పొడిగింపు

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 23: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారంతో పాలకవర్గ పదవీకాలం ముగియగా సోమవారం నుంచి మరో ఆరు నెలల పాటు లేదా ఎన్నికలు జరిగే వరకు పాలకవర్గం పదవీ కాలం పొడిగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం సొసైటీ చైర్‌పర్సన్‌గా నాగలక్ష్మి ఉన్న కమిటీలో మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ, జనసేన నేతలు

చిత్తూరు సిటీ, జనవరి 23: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. మంగళవారం చిత్తూరులోని 6, 7 డివిజన్లలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో గడప గడపకు 'రా.. కదలిరా' కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని దొరబాబు పేర్కొన్నారు. సీఎం జగన్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు నమోదు చేయించడం, దాడులు చేయించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నేతలు మాజీ ఎమ్మెల్సీ చంద్రప్రకాష్, సీఆర్ రాజన్, కటారి హేమలత, కాజూరు బాలాజి, గురజాల జగన్‌మోహన్, డీకే బద్రి నారాయణ, కోదండయాదవ్, మోహన్‌రాజ్, వెంకటేష్ యాదవ్, సీఎం విజయ, దుర్గా చౌదరి, రాజశేఖర్, శశికర్ బాబు, సుబ్రమణ్యం నాయుడు, ఈశ్వర్,ఆనంద్, శేషాద్రి, రాజేష్, కంద, రాణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జేఈఈ మెయిన్స్ పరీక్షలు



టీవీ సుబ్రమణ్యం

చిత్తూరు (సెంట్రల్), జనవరి 23: జేఈఈ మెయిన్స్ సెషన్ 1 పరీక్షలు బుధవారం నుంచి ఫిబ్రవరి ఒకటో తేది వరకు జరుగుతాయని సిటీ కోఆర్డినేటర్ టీవీ సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. చిత్తూరులో 1306 మంది పరీక్షలు రాసేలా సీటెమ్స్‌ను కేంద్రంగా ఎంపిక చేశామన్నారు. ఈ సెంటర్‌లోనే అన్ని రోజులు ఉదయం 9 గంటల నుంచి.. మధ్యాహ్నం 3 గంటల నుంచి రెండు విడతలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. తొలిరోజైన బుధవారం మధ్యాహ్నం సెషన్ నుంచి పరీక్షలు మొదలవుతాయన్నారు. నిర్ణీత సమయం దాటాక ఒక్క నిమిషమైనా ప్రవేశానికి అనుమతించబోమని స్పష్టంచేశారు. అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్, ఒక పాస్‌పోర్టు సైజ్ ఫొటో వెంట తీసుకు రావాలన్నారు. ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, చేతివాచీ తదితరాలకు అనుమతి లేదన్నారు.

చిత్తూరులో జూదం డబ్బు లూటీ!

చిత్తూరు, జనవరి 23: చిత్తూరు నగరంలో జూదం ఆడుతున్న ఓ ముఠా నుంచి గుర్తు తెలియని వ్యక్తులు రూ.20 లక్షలు లూటీ చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం రాత్రి రెండు గ్రూపులు నగర శివార్లలోని చిత్తూరు-బెంగళూరు జాతీయ రహదారి పక్కన జూదం ఆడుతున్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో జూదం ఆడి గెలుచుకున్న ఓ ముఠా నుంచి మరో ముఠా రూ.20 లక్షలు లూటీ చేసింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి బాధితులు వెనుకడుగు వేసినట్లు సమాచారం. జూదం నుంచి ఇంత మొత్తం సంపాదించడంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇబ్బంది వస్తుందని మిన్నకుండిపోయినట్లు తెలిసింది. అయినా, ఈ విషయం అటు ఇటు చేరి పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు ఆరా తీస్తున్నారు.

ఇద్దరు గజదొంగల అరెస్ట్

రూ.46.93 లక్షల బంగారు, వెండి, వస్తువుల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగలను పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వరరెడ్డి

తిరుపతి(నేరవిభాగం), జనవరి 23 : ఒంటరిగా ఉంటున్న, వయసు పైబడిన మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగులకు, తాళాలు వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ లక్షల రూపాయల విలువజేసే బంగారు, వెండి నగలు, వాహనాలను చోరీ చేస్తున్న ఇద్దరు గజదొంగలను తిరుచానూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.46.93 లక్షల విలువజేసే బంగారు, వెండి, వాహనాలు, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఎస్పీ పరమేశ్వరరెడ్డి మీడియాతో వివరాలు వెల్లడించారు. తిరుపతి మధురానగర్‌కు చెందిన పాపాని క్రాంతికుమార్ అలియాస్ క్రాంతి (26), కేటీ రోడ్డుకు చెందిన యమలం జ్ఞానేశ్‌కుమార్ అలియాస్ చంటి (25) చిన్ననాటి నుంచే చెడు అలవాట్లకులోనై డబ్బు కోసం దొంగతనాలు చేయడం ప్రారంభించారు. మూడు సంవత్సరాలుగా తిరుపతి, పరిసర ప్రాంతాల్లో అనేక దొంగతనాలు చేశారు. పిల్లలకు ట్యూషన్ చెబుతామని, బజాజ్ ఫైనాన్స్ నుంచి అడ్రస్ వెరిఫికేషన్‌కు వచ్చామని రకరకాల కారణాలు చెప్తూ ఇళ్లలోకి ప్రవేశించి అదను చూసి చైన్ స్నాచింగులు, చోరీలు చేయసాగారు. ఫిర్యాదులు రావడంతో క్రైం ఏఎస్పీ విమలకుమారి నేతృత్వంలో చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో తిరుచానూరు సీఐ శివప్రసాద్‌రెడ్డితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఈ ఇద్దరు నిందితులుగా గుర్తించి, కదలికలపై నిఘాపెట్టింది. తిరుపతి-రేణిగుంట మార్గంలోని వార్త క్రాస్ వద్ద ఉండగా అదుపులోకి తీసుకుంది. వారిని విచారించి 803 గ్రాముల బంగారు, 900 గ్రాముల వెండి ఆభరణాలు, ఓ రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్, 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.46,93,500 ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. నిందితులిద్దరూ విశాఖపట్నంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి చెన్నైలో అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు తమ విచారణలో తేలిందని వెల్లడించారు. నిందితులిద్దరిపై జిల్లా వ్యాప్తంగా 14 కేసులు ఉన్నాయని చెప్పారు. దొంగలను పట్టుకోవడమేగాక పెద్దమొత్తంలో నగలు, సొమ్మును రికవరీ చేసిన సీఐ శివప్రసాద్‌రెడ్డి, ఎస్ జగన్నాథరెడ్డి, ఏఎస్ఐ రాఘవయ్య, కానిస్టేబుళ్లు జాకీర్ హుస్సేన్, ప్రభాకర్, ప్రసాద్, లక్ష్మీప్రసాద్, మణిరత్నం, నాగార్జున, టెక్నికల్ విభాగం చందులను అభినందించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.





రామకుప్పంలో టీడీపీ శ్రేణుల ర్యాలీ - జయహో బీసీ సభలో మాట్లాడుతున్న కంచర్ల శ్రీకాంత్

బీసీలంతా ఏకమై వైసీపీని తరిమికొడదాం

జయహో బీసీ సభలో టీడీపీ నేతల పిలుపు

రామకుప్పం, జనవరి 23: 'వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలను తీరని ద్రోహం చేసింది. బీసీలంతా ఏకమై వైసీపీ నయవంచక పాలనకు చరమగీతం పాడాలి'అని ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌని వారిశ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్, కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి మునిరత్నం పిలుపునిచ్చారు. రామకుప్పం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో మంగళవారం నిర్వహించిన జయహో బీసీ సభలో వారు మాట్లాడారు. రాజకీయ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి ఈ ప్రభుత్వం తగ్గించడంతో 16800మంది బీసీలు పదవులకు దూరమయ్యారన్నారు. బీసీ నేతలు, కార్యకర్తలతో పాటు సాధారణ జనంపైనా దౌర్జన్యాలు పెరిగాయన్నారు. అక్రమ కేసులు బనాయించి. జైళ్ళపాలు చేశారన్నారు. బీసీలకు పదవులు తప్ప, అధికారం, ఆజమాయిషీ మొత్తం అగ్రవర్ణనేతలే చేలాయిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ హయాంలో బీసీ అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు వారు గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా అవకాశాలు కల్పించిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీ సబ్‌ప్లాన్ నిధులు, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, ఆదరణ పరికరాలు, కళ్యాణమస్తు వంటి కార్యక్రమాలను రద్దు చేసిందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పట్టనారాయణాచారి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజినేయరెడ్డి, మాజీ వైస్ఎంపీపీ చిన్నికృష్ణ, తెలుగుయువత మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విశ్వనాథ్, బీసీసెల్ జిల్లా కార్యదర్శి మనోహర్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి వెంకటరమణ, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు వేలు, సురేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జినరేష్, మండలఅధ్యక్షుడు హరీష్, నేతలు, క్యాకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు బందార్లపల్లె క్రాస్ నుంచి వేలాదిమంది బీసీలతో పోలీస్‌స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. డప్పుల హోరు, బాణసంచా పేలుళ్ళు, పార్టీ శ్రేణుల నినాదాల మధ్య ఈ ర్యాలీ సాగింది. తమిళనాడు నుంచి వచ్చిన డప్పు కళాకారులు, కీలుగుర్రాల కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాల్లో ర్యాలీ ఆకర్షణగా నిలిచాయి.



సోమవారం ఉదయం బీజేపీ నేతలు ఎగుర వేసిన పార్టీ పతాకం - సోమవారం సాయంత్రం అధికారులు ఎగురవేసిన జాతీయ పతాకం - మంగళవారం నిరసన తెలుపుతున్న బీజేపీ నేతలు

నగరిలో 'పతాక' వివాదం

నగరి, జనవరి 23: నగరిలోని ఓంశక్తి దేవాలయం ఎదురుగా తమ పార్టీ జెండాను ఎలా తొలగిస్తారంటూ మంగళవారం బీజేపీ నేతలు నిరసన చేపట్టారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలకం ఈశ్వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 అడుగుల బీజేపీ జెండాను ఎగురవేశారు. అక్కడే శ్రీరాముడి పటానికి పూలమాల వేసి పూజలు చేశారు. కాగా, సాయంత్రానికి బీజేపీ జెండాను తొలగించి.. ఆ స్తంభానికి అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అందించకనే పార్టీ పతాకాన్ని తొలగించి అవమానపరిచారంటూ మున్సిపల్ కార్యాలయం బీజేపీ నేతలు నిరసన తెలిపారు. ఈసందర్భంగా అధికారులు, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అధికార పార్టీకి తొత్తుగా కమిషనరు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కమిషనరు రాకపోవడంతో పట్టణాభివృద్ధి అధికారిణికి నిరసన తెలిపారు. కాగా, పది అడుగులకు మించి పతాకాన్ని ఎగురవేయరాదని, జెండా ఆవిష్కరణకు మున్సిపల్‌శాఖ అనుమతి పొందలేదని, అందుకే బీజేపీ పతాకాన్ని తీసేసి జాతీయపతాకాన్ని ఎగుర వేయించినట్లు అధికారులు చెప్పారు. కాగా, కమిషనరును సస్పెండ్‌చేసేవరకు పోరాటం ఆపేది లేదని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. నేతలు ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, రామ్మూర్తియాదవ్, రమేష్‌నాయుడు, యువరాజు, మునికృష్ణమనాయుడు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై 29 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

చిత్తూరు రూరల్, జనవరి 23: విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ 29 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ కృష్ణారెడ్డి తెలిపారు. చిత్తూరులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాకు సంబంధించిన ఈఈ కార్యాలయాల్లో రైతులు, ప్రజలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీఈఆర్సీ అధికారులు మాట్లాడి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారన్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంట వరకు అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

టక్కరి పోలీస్

- కానిస్టేబుల్ అవతారమెత్తిన సెక్యూరిటీ గార్డు
- యూనిఫాం, ప్రభుత్వ వాహనంతో హల్‌చల్



పోలీస్ యూనిఫాంలో అజయ్

శ్రీకాళహస్తి, జనవరి 23: ఒక ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు సినీఫక్కీలో కానిస్టేబుల్ అవతారమెత్తాడు. అధికారులతో స్నేహం చేస్తూ దర్జాగా ప్రభుత్వ జీపులోనే మూడేళ్ల పాటు హల్‌చల్ చేశాడు.కానిస్టేబుల్ యూనిఫామ్ ధరిస్తూ ప్రజలందరినీ నమ్మించాడు. వసూళ్లపర్వంలో అతడి అత్యుత్సాహం అసలు పోలీస్ సిబ్బందిలో అసహనం పెంచింది. దీంతో ఈ టక్కరి పోలీస్ తతంగాన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఇన్నాళ్లూ అతడిని నిజమైన పోలీసుగా భావించిన జనం కంగుతిన్నారు. శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టకు చెందిన అజయ్ ముక్కంటి ఆలయంలో నాలుగేళ్ల క్రితం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా చేరాడు. భక్తులతో దురుసు ప్రవర్తన కారణంగా రెండు నెలలకే అక్కడినుంచి సాగనంపారు. తిరుమలలో అతడి మామ నాలుగేళ్ల క్రితం సెక్యూరిటీ టెండరు దక్కించుకోవడంతో అజయ్ కొంతకాలం అక్కడ పనిచేశాడు. పోలీసుశాఖ ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని తీసుకునేది.మూడేళ్ల క్రితం మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా 12మంది ట్రాఫిక్ నియంత్రణ కోసం శ్రీకాళహస్తికి వచ్చారు.వారిలో వున్న అజయ్ కుమార్ శ్రీకాళహస్తిలోని కొందరు పోలీసు అధికారులతో స్నేహం ఏర్పరచుకున్నారు. కొద్దిరోజుల తర్వాత అజయ్ మామకు సెక్యూరిటీ కాంట్రాక్టు ముగిసింది.దీంతో అజయ్ శ్రీకాళహస్తిలో ఓ అధికారి పంచన చేరాడు. అజయ్‌ని ఆయన తన ప్రైవేటు డ్రైవర్‌గా అధికారి అందరికీ పరిచయం చేశాడు.కొద్ది నెలలపాటు ఆయన వెంటే జీపు నడుపుతూ గడిపేవాడు.వాహనాల తనిఖీలు కూడా చేసేవాడు. అధికారితో స్నేహంగా ఉండడంతో కానిస్టేబుళ్లు ప్రశ్నించేవారు కాదు. మెల్లగా అజయ్‌కు ధీమా ఏర్పడింది. ఇక ఎవ్వరూ అడగరు అన్న ధైర్యంతో యూనిఫామ్ ధరించాడు. హోంగార్డులు సైతం పోలీసు లోగోను ధరించడం నేరం.జంగిల్ షూస్ అనేది కేవలం గ్రేహౌండ్స్ శిక్షణ పొందిన సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ప్రస్తుతం అలాంటివారు జిల్లాలో41మంది మాత్రమే ఉన్నారు.అయితే అజయ్ అందరికీ భిన్నంగా ఖరీదైన యూనిఫామ్ వేసేవాడు. సినిమా హీరోలా నల్ల కళ్ళజోడు ధరించేవాడు. డ్రైవరుగా అవకాశమిచ్చిన అధికారి ఏడాదిన్నరక్రితం బదిలీ అయ్యారు. ఆ తర్వాత ఓ ఏఎస్ఐతో జత కట్టిన అజయ్ పోలీస్‌గా చలామణి అయ్యాడు. ఈసమయంలో మరో అధికారితో పరిచయం బలపడి ఆయన చెంత తిష్ట వేశాడు. ప్రభుత్వ జీపు దొరకడంతో సరదాగా టీ తాగే దగ్గర నుంచి ఇంటి సరుకులు తీసుకెళ్లే వరకూ పోలీస్ వాహనంలోనే తిరిగేవాడు. సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, హోటళ్లు, మాంసపు దుకాణాల్లో దర్జాగా వసూళ్లకు పాల్పడేవాడు. అధికారి వాహనంలో వస్తుండడంతో హోటళ్ల నిర్వాహకులు అడిగినప్పుడంతా ఆహారపు పార్సిళ్లు అందజేసేవారు. స్టేషన్లో సిబ్బందికి తరచూ టిఫిన్లు, భోజనాలు ఉచితంగా తీసుకొస్తుండడంతో ఎవరూ ఈ అనధికారిక పోలీసును ప్రశ్నించలేదు. ఏడాదిన్నర కాలం అధికార దర్పం ప్రదర్శించిన అజయ్ స్టేషన్లో కొందరిని ధిక్కరించే స్థాయికి చేరుకోవడంతో ఇతగాడి నిజస్వరూపాన్ని ఎవరో సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. చూసిన జనమంతా కంగుతిన్నారు. ఉన్నతాధికారులు విచారిస్తే ఎవరి మెడకు ఉచ్చు బిగుసుకుంటుందో అన్న ఆందోళన కొందరు అధికారుల్లో కన్పిస్తోంది.

మీ ఇష్టారాజ్యం కుదరదు!

- కార్యకర్తల ఇండ్లకున్న టీడీపీ పోస్టర్లు తొలగించడంపై శ్రేణుల నిరసన



మంగళం సచివాలయం వద్ద టీడీపీ శ్రేణులతో కలసి బైఠాయించిన సుధారెడ్డి (ఇన్‌సెట్లో) నానీ వాల్‌పోస్టర్లను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

తిరుపతి (రవాణా), జనవరి 23 : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళంలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది.టీడీపీ కార్యకర్తలు తమ ఇళ్లకు వేసుకున్న పార్టీ వాల్‌పోస్టర్లను మంగళవారం పంచాయతీ సిబ్బంది తొలగించడంపై టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పులివర్తి నానీ సతీమణి సుధారెడ్డి ఎస్‌సీబీఏన్ కాలనీకి చేరుకుని వాల్‌పోస్టర్లను ఎందుకు తొలగిస్తున్నారంటూ పంచాయతీ సిబ్బందిని ప్రశ్నించారు.హోర్డింగులు, బ్యానర్లు కట్టరాదంటూ జీవో ఉందని వాల్‌పోస్టర్లు అతికించాలంటే ముందస్తు అనుమతి తీసుకుని పన్ను చెల్లించాలని కార్యదర్శి సమాధానం ఇచ్చాడు. అయితే తామేం హోర్డింగ్‌లు, బ్యానర్లు కట్టలేదని తమ పార్టీ కార్యకర్తల ఇళ్లకు నానీ వాల్‌పోస్టరు అతికించుకుంటే తొలగించే హక్కు ఎవరు ఇచ్చారంటూ సుధారెడ్డి ప్రశ్నించారు. మంగళం సచివాలయంలో వైసీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఫొటో ఎవరి అనుమతితో పెట్టారని నిలదీశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సొంత రాజ్యాంగం నడుస్తోందంటూ విమర్శించారు. సొంత ఖర్చుతో తాము వాల్‌పోస్టర్లు వేసుకోకూడదని రాతపూర్వకంగా తమకు ఇచ్చే వరకు వెళ్లబోమంటూ సచివాలయం ముందు పార్టీ కార్యకర్తలతో కలిసి సుధారెడ్డి బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ శ్రేణులు కూడా అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దాదాపు రెండు గంటల తరువాత పంచాయతీ కార్యదర్శి రాజేష్ రాతపూర్వకంగా పత్రాన్ని సుధారెడ్డికి ఇచ్చారు. నిజానికి పంచాయతీ పరిధిలో వైసీపీ వాల్‌పోస్టర్లు కూడా ఉన్నాయి. వాటికి లేని ముందస్తు అనుమతి టీడీపీ పోస్టర్లకు మాత్రం ఎందుకు తీసుకోవాలని టీడీపీ శ్రేణులు ప్రశ్నించాయి.

జర్నలిస్టును అడ్డుకున్న వైసీపీ నాయకులు

ఈ సంఘటనను కవర్ చేయడానికి వెళ్లిన ఏబీఎన్ ఛానల్ ప్రతినిధిని వైసీపీ నేతలు అడ్డుకున్నారు. వాల్‌పోస్టర్లను తొలగించిన తీరుపై పంచాయతీ కార్యదర్శి రాజేష్‌ను, ఈవో పీఆర్డీ గిరిధర్‌ను ప్రశ్నలు అడుగుతున్న సమయంలో వైసీపీ నాయకులు పెద్దగా కేకలు పెట్టడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది.సర్దిచెప్పాల్సిన పోలీసులు కూడా ప్రేక్షకపాత్ర పోషించడం విమర్శల పాలైంది.

ఏమయ్యా.. అభ్యర్థిగా నేను వద్దా?

కార్వేటినగరం వైసీపీ నేతతో ఎంపీ రెడ్డెప్ప చమత్కారం

చిత్తూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 'ఏమయ్యా నేను అభ్యర్థిగా వద్దా మీకు. ధర్నాలు బలంగా చేస్తున్నావు' అని కార్వేటినగరం ఎంపీపీ లత భర్త బాలాజీ నాయుడితో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప చమత్కరించారు. మంగళవారం చిత్తూరులో జరిగిన జడ్పీ సమావేశం సందర్భంగా వారిద్దరూ తారసపడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ నవ్వుతూ బాలాజీతో మాట్లాడారు. జడ్పీ సమావేశం అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడారు. జీడీనెల్లూరులో మీ అభ్యర్థిత్వాన్ని స్థానిక వైసీపీ నాయకులు వ్యతిరేకిస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా.. 'ఆ అంశంపై నేను మాట్లాడను. నిజనిజాలు మీకే తెలుసు. విశ్లేషించలేను. వ్యతిరేకించి మాట్లాడలేను. నారాయణ స్వామి నాకు మిత్రుడు. మా ఇద్దరి మధ్య ఏ పొరపొచ్చాలు లేవు' అని చెప్పుకొచ్చారు. 'పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. మేం కొన్ని అనుకోవడం, అవి నెరవేరకుంటే బాధ పడటం అంటూ ఏం ఉండదు. సీఎం జగన్ స్థాపించిన పార్టీలో మేమంతా ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఉన్నాం. వచ్చే ఎన్నికల్లో సీఎం ఏది ఆదేశిస్తే దాన్ని నేను శిరసావహిస్తాను' అని పేర్కొన్నారు.

ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ.324.35 కోట్ల చెక్కు



చిత్తూరు కలెక్టరేట్, జనవరి 23: కలెక్టరేట్‌లో మంగళవారం వైఎస్సార్ ఆసరా కింద రూ.324.35 కోట్ల చెక్కును ముఖ్య అతిథుల చేతులమీదుగా ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, కలెక్టర్ షన్మోహన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయ రెడ్డి, చిత్తూరు మేయర్ అముద, ఎల్డీఎం హరీష్, డీఆర్డీఏ పీడీ తులసి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలున్న వారికి రిజిస్ట్రేషన్లు చేయాలి: జేసీ

చిత్తూరు కలెక్టరేట్, జనవరి 23: పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం ద్వారా పట్టాలు పొందిన వారి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభించి ఫిబ్రవరి 9వ తేదీతో పూర్తి చేయాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వీఆర్వో లాగిన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. దీనిపై బుధవారం సబ్ రిజిస్ట్రార్ల ద్వారా వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు, 25న డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.

స్విమ్స్‌లో 26న ఓపీ, ఓటీ సేవలకు సెలవు

తిరుపతి సిటీ, జనవరి 23 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న స్విమ్స్‌లో ఓపీ, ఓటీ సేవలకు సెలవు ప్రకటిస్తున్నట్లు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతాయని వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

● టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సేవాకార్యక్రమాలు ● ములకలచెరువులో జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 41 కేజీల కేక్ కట్‌చేసి పంచడంతోపాటు 700 మందికి అన్నదానం


మదనపల్లెలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేత అమరనాథ్


కేక్ కట్ చేస్తున్న రాటకొండ బాబురెడ్డి, రామకృష్ణాచారి


కేక్‌కట్ చేస్తున్న టీడీపీ, జనసేన నేతలు రామాంజనేయులు


గుర్రంకొండలో దివ్యాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మదనపల్లె టౌన్, జనవరి 23: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మదనపల్లెలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. మండలాధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు, మేకలరెడ్డిశేఖర్, రఘు, రఫి పాల్గొన్నారు. అలాగే స్థానిక కమ్మవీధి సర్కిల్ వద్ద మున్సిపల్ కౌన్సిలర్ తులసి, రామకృష్ణాచారి ఆధ్వర్యంలో లోకేశ్ జన్మదినవేడుకలను నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత రాటకొండ బాబురెడ్డి కేక్ కట్ చేసి టీడీపీ నాయకులకు పంచిపెట్టారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పారిశ్రామిక వేత్త, టీడీపీ నేత కె.అమరనాథ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి. బెంగళూరు బస్టాండులో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కార్యాలయంలో టౌన్‌బ్యాంకు మాజీ ఛైర్మన్ విద్యాసాగర్, శివన్న, నాగూర్‌వలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దేవతానగర్‌లోని చైతన్య అనాథాశ్రమంలో మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌ఏ మస్తాన్, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో దొరస్వామినాయుడు, ఆర్‌జే వెంకటేశ్, జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత కేక్ కట్ చేసి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి రాటకొండ మధుబాబు ప్రసంగించారు.

ములకలచెరువులో 41 కేజీల కేక్‌తోపాటు భారీగా అన్నదానం

ములకలచెరువు, జనవరి 23: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నేత నారా లోకేశ్ తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ యువనేత, ప్రముఖ పారిశ్రామికవేత్త దారసిపల్లె జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు సర్కిల్‌లో మంగళవారం భారీ ఎత్తున బాణా సంచా పేల్చి 41 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అలాగే ఆయన నివాసంలో 700 మందికిపైగా అన్నదానం చేశారు. ఆయన దగ్గరుండి స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, యువకుల సమస్యలపై గళమెత్తి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించి చరిత్ర సృష్టించారన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నారా లోకేశ్‌కు అండగా నిలవాలన్నారు. కార్యక్రమాల్లో టీఎన్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడు, నేతలు చల్లపల్లె వేణుగోపాల్‌రెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మార్కేరీ ఆంజనేయరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, పీటీఎం మండలం దేవప్పకోట సర్పంచ్ సురేష్, నాయకులు సయ్యద్ బాషా, రెడ్డిబాషా, ఎర్రంరెడ్డి, చల్లపల్లె పవన్‌కుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, పాలగిరి శివలతో పాటు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సంతవీధులో ఉన్న దివ్యాంగుల పిల్లలకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు నాయిని, జగదీష్‌కుమార్, మేకల చలపతి, మురళీ, చలమారెడ్డి, రెడ్డిశేఖర్, సుధాకర్, సుంకర రెడ్డిశేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను మహల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఐ-టీడీపీ అధ్యక్షుడు పి.షబ్బీర్ హుస్సేన్, యూనిట్ ఇన్‌చార్జి మాజీ సర్పంచు మహ్మద్ ఆలీ, మైనారిటీ అధ్యక్షుడు మున్వర్ ఆలీ, టీడీపీ నాయకులు తమీమ్ ఖాన్, సర్వర్, అజమ్ షేర్‌ఖాన్, అరుణ్, సుబ్బయ్య, చాంద్ బాషా, హరి, మహబూబ్ బాషా పాల్గొన్నారు. కలికిరి క్రాస్‌రోడ్డులో పలువురు టీడీపీ శ్రేణులు కేకు కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జనార్ధన గౌడ్, గిరిబాబు, మురళి, మధుసూదనరెడ్డి, అగస్త్రీశ్వర్, రాఘవేంద్ర, జ్ఞానమూర్తి, వేణు, వెంకట్రమణ, అశోక్, సుబ్బయ్య పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అని వాల్మీకిపురం మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, పీలేరు మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రమేష్, నాయకులు పీవీ నారాయణ, కోసూరి చంద్రమౌళి, రాజేంద్రాచారి, మహిళా నాయకురాలు స్వర్ణలత, తెలుగు యువత చాను, మురళి, కువైట్ సయ్యద్‌బాషా, డిష్ బ్రదర్స్ ఆనంద్, బషీర్, ఖాదర్‌వల్లి, ఆలీ, ఆదినారాయణ, గాంధీపేట రెడ్డి, పద్మనాభరెడ్డి, హనీష్, రెడ్డిరామ్, గోవింద్, గంగులప్ప, పాల్గొన్నారు.


ములకలచెరువులో భోజనం వడ్డిస్తున్న టీడీపీ నేత జయచంద్రారెడ్డి

బి.కొత్తకోటలో : బికొత్తకోట పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు మాట్లాడుతూ పాదయాత్రతో లోకేశ్ ప్రజల మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బంగారు వెంకట్రమణ, మైనారిటీ కార్యదర్శి ఎండీ మస్తాన్, మండల ప్రధానకార్యదర్శి కుమార్, మాజీ ఉపసర్పంచ్ షమీవుల్లా, చాకనా రాజా, కుడుం రంజిత్, నాగరాజు, శిల్ప ఆంజి, బీరంగి ఆనంద్, షఫీ, శ్రీనాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కలికిరిలో కేకు కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


వాల్మీకిపురంలో నారా లోకేష్ జన్మదిన కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు


బి.కొత్తకోటలో లోకేశ్ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న టీడీపీ నాయకులు


మదనపల్లె అనాథాశ్రమంలో చిన్నారులకు కేక్ పంచుతున్న పఠాన్‌ఖాదర్‌ఖాన్ తదితరులు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు ఆదర్శం


చంద్రబోస్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పీలేరు, జనవరి 23: దేశంలోని యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు కొనియాడారు. అజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి కలిగించారని నేతాజీని స్మరించుకున్నారు. మండలంలోని జంగంపల్లె ఉన్నతపాఠశాలలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టి.గంగాధరం, ఉపాధ్యాయులు రేణుక, షరీఫ్, వెంకట్రమణ, టి. వెంకట్రమణ, రామమూర్తి, రమణ్య, ఆనంద రాజు, అశోక్, ఫారూక్, విద్యార్థులు పాల్గొన్నారు.


నేతాజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కృష్ణారెడ్డి తదితరులు

బి.కొత్తకోటలో: పరాక్రమ దివస్‌గా పిల వబడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం బి.కొత్తకోటలోని వాకర్స్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాకర్స్ యూనియన్ నాయకుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేతాజీ జైహింద్ నినాద సృష్టికర్త అని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక సార్లు జైలుకు వెళ్లిన త్యాగశీలి అని కొనియాడారు. కార్యక్రమంలో నాగ భూషణం, ప్రభాకర్, ఈశ్వరప్ప, రాజశేఖర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


చంద్రబోస్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వాల్మీకిపురంలో: స్వాతంత్ర్య ఉద్యమ యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారానే బ్రిటీష్ వారిని తరిమి కొట్టవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్, పాఠశాల హెచ్‌ఎం రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు దామోధర్, రమేష్‌బాబు, యుగంధర్, సువర్ణాదేవి, రమాదేవి, అరుణకుమారి, రాధాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

30లీటర్ల నాటుసారా స్వాధీనం..వ్యక్తి అరెస్ట్

నిమ్మనపల్లి, జనవరి 23: గుట్టుచప్పుడు కాకుండా నాటుసారాను విక్రయిస్తున్న ఓవ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 30లీటర్ల స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు ఏఎస్‌ఐ శివరామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గంగా పురంపల్లి గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించి చెంజి నారాయణ(60)ను అదుపులోకి అరెస్టు చేసినట్లు తెలిపారు.

బోరు వేశారు.. కనెక్షన్ మరిచారు



పెద్దతిప్పసముద్రం జనవరి 23 :మండలంలోని రంగసముద్రం పంచాయతీ సాలేవాండ్లపల్లె తాగునీటి అవసరాల కోసం పంచాయతీ అధికారులు ఏడాది క్రితం బోరు వేశారు. ఆ బోరుకు పంపు, మోటర్‌ను సైతం అమర్చారు. గ్రామంలోకి పైపు లైన్‌ను సైతం వేశారు. అయితే ఏడాది గడుస్తున్నా ఇంత వరకు ఆ బోరుకు విద్యుత్ కనెక్షన్ కోసం ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం లేదని సాలేవాండ్లపల్లె గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏడాది గడుస్తున్నా ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఆ బోరు నిరుపయోగంగా పడి ఉంది. వేసవి కాలం వస్తుండడంతో తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆం దోళన చెందుతున్నారు. సంబందిత అదికారులకు ఎన్ని సార్లు మొరపె ట్టుకున్నా ప్రయోజనం లేదని గ్రామస్థులు అంటున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి విద్యుత్ కనెక్షన్‌ను ఏర్పాటు చేసి గ్రామానికి నీటి సమస్య లేకుండా చేయాలని సాలేవాండ్లపల్లె గ్రామస్థులు విన్నవించుకుంటున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

పెద్దఇప్పసముద్రం జనవరి 23 : మండల కేంద్రమైన పీటీఎంలో వెలసిన ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా, కమనీయంగా నిర్వహించారు. పీటీఎంకు చెందిన ఆధ్యాత్మిక వేత్త సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం శివునికి అత్యంత ప్రీతిపదమైన ఆరుద్ర నక్షత్రం కావడంతో ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని సుందరంగా అలంకరించారు. అనంతరం సాయంత్రం కర్ణాటక రాష్ట్రానికి చెందిన వేదపండితులైన పణితేజస్వామి, కన్నాస్వామి లచే శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. శివపార్వతుల కల్యాణం మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కల్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు పీటీఎంతో పాటు సమీప గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం కల్యాణమహోత్సవానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


పీటీఎం శివాలయంలో శివపార్వతుల కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

బి. కొత్తకోట సర్వేయర్‌ను సస్పెండ్ చేయాలి

రాయచోటి(కలెక్టరేట్), జనవరి 23: అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం సర్వేయర్ రాజేంద్రుడును సస్పెండ్ చేయాలని సీపీఎం నాయకులతో కలిసి గుండువారిపల్లె గ్రామ రైతులు మంగళవారం రాయచోటి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు మాట్లాడుతూ గుండువారిపల్లె గ్రామంలో సర్వే నెంబర్ 271 సర్వే నెంబర్ 271/1 సర్వే నెంబర్ 272 సర్వే నెంబర్ 285లో ప్రభుత్వ సర్వేయర్‌గా ఉండే రాజేంద్ర 4.50 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని తన తల్లి పేరు మీద అక్రమంగా వన్‌బీని సృష్టించుకున్నాడ న్నారు. కంచె చేను మేసే విధంగా ప్రభుత్వ భూములను అధికారులు వారి కుటుంబ సభ్యుల పేరు మీద ఆన్‌లైన్ చేసుకొని కబ్జా చేస్తుంటే జిల్లా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న సర్వేయర్‌ను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వ స్థలాన్ని గ్రామస్తులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే కబ్జా చేస్తే ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గుండువారిపల్లె రైతులు సుదర్శన్, చంద్రమోహన్, భాస్కర్, కే. రమణ, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, బీ. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సీపీయం నేతలు

రా.. కదలిరా బహిరంగ సభ వాల్‌పోస్టర్ల విడుదల

రాయచోటిటౌన్, జనవరి23: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ఈ నెల 27న జరగనున్న రా కదలిరా బహిరంగ సభకు సంబంధించి కాటిమాయకుంట మాజీ సర్పంచ్ కొండా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించిన 10 వాల్‌పోస్టర్లను మంగళవారం మం డిపల్లి రాంప్రసాద్ రెడ్డి విడుదల చేశారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జయ రాంరెడ్డి, సురేంద్రరెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

అంగీకరించిన అంశాలు అమలు చేయాలి

రాయచోటిటౌన్, జనవరి23: అంగన్‌వాడీల డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం అంగీకరించిన అంశాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ (ఏఐటీయూసీ) అన్న మయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి కోరారు. అంగన్వాడీలు 42 రోజుల పోరాటం అనంతరం ప్రభుత్వంతో చర్చలు సఫలం అయిన సందర్భంగా మంగళవారం వారు రాయచోటిలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాటా ్లడారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు అనురాధ, దుర్గా, విజయ, ఫరీదా, తులసి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కాలి బూడిదవుతున్న ప్రభుత్వ మందులు..!


గుర్రంకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాల్చిన మందులు, మాత్రలు

గుర్రంకొండ, జనవరి 23:పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వాలు మందులు, మాత్రలు ఆరోగ్య కేంద్రాల్లో కాలం చెల్లి వృథాగా మారుతున్నాయి. ఈ మాత్రలను రోగులకు సకాలంలో ఇవ్వకపోవడం తోనే పెద్ద మొత్తంలో నిరుపయోగమవుతున్నట్లు రోగులు, ప్రజలు చర్చించుకొంటున్నారు. గుర్రంకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం 24 గంటల కాన్పుల ఆసుపత్రిగా ఉంది. ఈ ఆసుప్రతికి ప్రతి రోజు వందకు పైగా ఓపీ రోగులు వస్తారు. ఈ క్రమంలో ఆసుపత్రికి లక్షలాది రూపాయల్లో మందులు, మాత్రలు వస్తాయి. ఈ మందులు, మాత్రలను ఆసుపత్రికి వచ్చే రోగులకు అనువుగా ఇవ్వడం లేదని రోగులు వాపోతున్నారు. దీంతో ఆసుపత్రిలో మందులు, మాత్రలు మగ్గుతూ కాలం చెల్లుతున్నాయి. ఈ కాలం చెల్లిన మందులు, మాత్రలను సిబ్బంది ఆసుపత్రి ఆవరణలోని ఓ మూలను పడేసి కాల్చి బూడిద చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మందులు, మాత్రలను బూడిద చేయడానికి గల కారణాలు మాత్రం తెలియడం లేదు. జిల్లా అధికారులు స్పందించి మందులు, మాత్రలు వృథా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై వైద్యాధికారి రవీంద్రనాయక్ వివరణ కోరగా ఆసుపత్రి ఆవరణలో మందులు, మాత్రలను కాల్చిన విషయం తన దృష్టికి రాలేదన్నారు. సిబ్బందిని విచారించి కారణాలను తెలుసుకుంటామన్నారు.

వైసీపీ అరాచకపాలనకు చరమగీతం పాడండి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

కురబలకోట, జనవరి 23: తంబళ్లపల్లె నియోజవర్గంలో వైసీపీ ప్రభుత్వ అరాచకపాలనకు రోజులు దగ్గర పడ్డాయని, మరో రెండు నెలల్లో టీడీపీ,జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంగళ్లలో జరిగిన జయహో బీసీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో నియోజకవర్గంలో దౌర్జన్యాలు, గుండాయిజం పెరిగిపోవడంతో పేదలు, సామాన్యులు స్వేచ్ఛగా బతకలేకపోతున్నారన్నా రు. బీసీ సాధికార యాత్ర పేరుతో వైసీపీ నాయకులు బస్సు యాత్ర చేపట్టి బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. ప్రశాంతవాతా వరణానికి మారుపేరైన తంబళ్లపల్లెను అన్ని విధాలా నాశనం చేశారన్నారు. ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేవుడు, పేదల భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడిని సీఎం చేయడమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పరిశీల కుడు గురవారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ తెలుగు ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ వైజి సురేంద్ర, రమణ, మాజీ ఎంపీపీలు భూమిరెడ్డి, తిమ్మరాయుడు, గుడె శ్రీనివాసులు, బొగ్గు బాస్కర్, జనార్ధన్ గౌడ్, చంద్ర, అశోక్, బొగ్గు భాస్కర్ పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలు అజ్ఞాతంలోకి వెళ్లాల్సిందే..


సమావేశంలో మాట్లాడుతున్న అమరనాథ్, ఆర్‌జే వెంకటేశ్

మదనపల్లె టౌన్, జనవరి 22: ఎన్నికల తరువాత ఇప్పుడున్న వైసీపీ ఎమ్మెల్యేలు అజ్ఞాతంలోకి వెళ్లిపోతారని టీడీపీ నేత కె.అమరనాథ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్లగా వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి, ఇంటిల్లిపాది బాధలు పడేలా చేసిందన్నారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమే అని అంతకు అంత బదులు తీర్చుకుంటారన్నారు. మదనపల్లెను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బెంగళూరులో తనకున్న పరిచయాలతో మదనపల్లెలో పదుల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామ న్నారు. టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంక టేశ్, రాటకొండ మధుబాబు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ పీలేరులో రా..కదలిరా.. కార్యక్రమానికి విచ్చేస్తున్న చంద్రబాబునాయుడు బహిరంగ సభకు మదనపల్లె నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

విధుల్లో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు


ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు పత్రాలను అందజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

బి.కొత్తకోట జనవరి 23 : బి.కొత్తకోట అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి వచ్చి విధుల్లో చేరినట్లు లిఖితపూర్వక పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు శ్రీవాణి, కుమారి, చాంద్‌బీ లు మాట్లాడుతూ సీఐటీయూ నాయకుల సహకారంతో వెనకడుగు వేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు పోరాటాలు చేయడంతో ఎట్టకేలకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోకెల్లా అన్నమయ్య జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో హాజరై పోరాట పటిమ చూపించారని ప్రశంసించారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై పోరాడేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో పురిటిబిడ్డ మృతి..ఎంఎస్‌కు ఫిర్యాదు


ఆస్పత్రి సిబ్బందిపై ఎంఎస్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు నరేష్, కుటుంబీకులు

మదనపల్లె టౌన్, జనవరి 22: మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం ఉదయం పుట్టినబిడ్డ మృతి చెందడంతో బాధితులు ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. బి.కొత్తకోట మండలం బీరంగి పంచాయతీ జరపల్లెకు చెందిన నరేష్, అలివేలు దంపతులు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. తొలిసారి గర్భిణీ అయిన అలివేలు(24) కాన్పుకోసం పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో బి.కొత్తకోట ప్రభుత్వాస్పత్రికి వెళ్లింది. అక్కడ కాన్పు కష్టమవుతుందని, ఓ నెగటివ్ రక్తం అవసరం అవుతందని చెప్పడంతో 108 వాహనంలో అలివేలును మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇక్కడ అమెను పరీక్షించిన వైద్యులు సెలైన్ ఎక్కించి నొప్పులు ఎక్కువైతే చెప్పమని పక్కనే ఉన్న గదిలో పడుకున్నారు. కాగా వేకువజామున అలివేలుకు నొప్పులు ఎక్కువ కావడంతో డాక్టర్‌ను పిలవాలని నర్సులకు చెప్పారు. అక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నర్సులే కాన్పు చేశారు. కాని పురిటిలోనే మగబిడ్డ మృతి చెందడంతో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని నరేష్, కుటుంబీకులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న టు టౌన్ పోలీసులు, మెడికల్ సూపరింటెండెంట్ పద్మాంజలి బాధితులను పిలిచి విచారించారు. బిడ్డ బరువు తక్కువ ఉండటం వల్లనే మృతిచెందాడని చెప్పారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడు నరేష్ పట్టుబట్టారు. చివరికి డాక్టర్ ప్రసాదరాజు, ఇతర వైద్యులు నరేష్‌కు నచ్చజెప్పి సమస్యను సర్దుమణిగించారు.

ఎంఎన్‌ఆర్ గార్డెన్స్ కృష్ణా రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం


కృష్ణారెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న రామచంద్రారెడ్డి

పీలేరు, జనవరి 23: స్థానిక ఎంఎన్‌ఆర్ గార్డెన్స్ యజమాని కృష్ణారెడ్డి మృతికి స్థానిక ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి సంతాపం ప్రకటించారు. మంగళవారం కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు హాజరై నివాళులర్పించారు.

ఉచిత వైద్య సేవలు పేదలకు చక్కని తోడ్పాటు


కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న డైరెక్టర్ ద్వారకనాథ్

కురబలకోట, జనవరి 23: ఉచిత వైద్య సేవలు పేదలకు ఎంతగానో తోడ్పడుతాయని డైరెక్టర్ ద్వారకనాథ్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మిట్స్ ఎన్‌ఎస్‌ఎస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం, ఉచిత కంటి వైద్యశిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మరణిస్తున్నారని, అలాంటి వారికి రక్తదాన శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. చాలా మంది లో రక్తదానం చేయడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయనే అపోహ ఉందని, దానిని తొలగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన 120 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, మెంబర్ మహేష్, వైస్ ప్రిన్సిపాల్ రామనాథమ్, డాక్టర్ అమరావతి, డీన్‌లు తులసీరామ్ నాయుడు, చెన్నయ్య, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు వాటర్‌ప్లాంట్ వితరణ

● 250 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ


విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న మురళీమోహన్, సుధీర్‌రెడ్డి

గుర్రంకొండ, జనవరి 23:గుర్రంకొండ ఏపీ గురుకుల బాలిక పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను దాతలు మురళీమోహన్, సుధీర్‌రెడ్డిలు వితరణగా అందజేశారు. ఇందులో భాగంగా 300 లీటర్ల సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను పాఠశాల్లో ఏర్పాటు చేయించారు. అలాగే 250 మంది విద్యార్థినులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ దిలీప్‌కుమార్, నాయకులు జయచంద్రారెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.